WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 06 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 64
పేజీలు: 08 | వెల: రూ.2:00

కెనడాపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్

స్టార్ లింక్ తో కెనడా డీల్ రద్దు

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మిత్రుడు, శత్రువు అనే తేడా లేకుండా ట్రంప్ అందరిపై భారీ సుంకాలు విధిస్తున్నారు. తమ పొరుగు దేశం కెనడాపై కూడా 25 శాతం సుంకం విధించారు. ఈ నేపథ్యంలో కెనడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్ లింక్ తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీల్ ను రద్దు చేస్తున్నట్టు ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రకటించారు.

మిగతా 2 లో..

అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

కాంగ్రెస్ పార్టీపై మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం):
కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ

మిగతా 2 లో..

విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడమా?

కార్పోరేట్లకు ఊడిగం మానాలి

- వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం
- ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి
- ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పలకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడం సరికాదు.

న్యూఢిల్లీ,మార్చి5(సాక్ష్యం):
కార్పోరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు,

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

రెండు స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు

సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బీజేపీ

కరీంనగర్,మార్చి5(సాక్ష్యం):
తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి

మిగతా 2 లో..

అంతర్గత విషయాలు బయట చర్చిస్తే

ఖబడ్దార్

నటనలు మాని పార్టీకోసం నిజంగానే పనిచేయండి

కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం):
పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై

మిగతా 3 లో..

తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం):
ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో..

మిగతా 2 లో..

కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని

బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

- బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
- కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులు
- నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు
- కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు
- కృష్ణా జలాలను కాపాడుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం
- సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు
- మిగులు జలాలపై కేంద్రానికి లేఖ రాయండి
- చంద్రబాబుకు హరీష్ రావు సవాల్

సిద్దిపేట,మార్చి5(సాక్ష్యం):
బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం స

మిగతా 3 లో..

సీఎంను కలిసిన సీపీఐ బృందం

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం):
సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.



ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

రంగనాయకసాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం

సిద్దిపేట,మార్చి5(సాక్ష్యం):
సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి

మిగతా 2 లో..

సంపాదకీయం

బిజెపి పునర్విభజన రాజకీయం !

దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేలా రాజకీయ ఎజెండాతో ముందుకు పోతుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడమా?

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పు కోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్ మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

మొదటిపేజీ తరువాయి..

చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాం టి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉ ండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చప్పట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉ న్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.
అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

కెనడాపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

తాము ఆర్థికంగా దెబ్బతినేలా చేస్తామంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ అన్నారు. ఒంటారియోను ధ్వంసం చేస్తామంటే చూస్తూ కూర్చోనని... చిరునవ్వుతో చేయాల్సిందంతా చేస్తానని చెప్పారు. ఒంటారియోతో స్టార్ లింక్ కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దుచేయడం పూర్తయిందని తెలిపారు. తమ స్టోర్ల నుంచి అమెరికా ఆల్కహాల్ ను తొలగించాలని యోచిస్తున్నామని చెప్పారు. స్టార్ లింక్ డీల్ కింద తొలుత 15 వేల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సదుపాయం అందించాల్సి ఉంది. చిరకాల మిత్ర దేశమైన కెనడాపై ట్రంప్ సుంకాలు ఎందుకు విధిస్తున్నారని డగ్ ఫోర్డ్ ప్రశ్నించారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళుతున్నాయని, వారు తమ ఇంధనంపై ఆధారపడి ఉన్నారని, వాళ్లు కూడా నొప్పి అనుభవించాలని అన్నారు. సన్నిహిత మిత్రులు, పొరుగు వారిపై ట్రంప్ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. కెనడాపై సుంకం విధించడం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందకే వస్తుందని అన్నారు.

అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

మొదటిపేజీ తరువాయి..

సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

ఏఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం): ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు

చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

తగ్గుతున్న రాత్రిపూట ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం): రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపుణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. ఇక నగర శివార ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలిగాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది. మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.

1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్
తమిళనాడు అఖిలపక్ష భేటీ తీర్మానం

చెన్నై,మార్చి5(సాక్ష్యం): 1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ పక్రియ చేపట్టాలని, రాబోయే 30 ఏళ్లపాటు అదే అమల్లో ఉండాలనితమిళనాడు సిఎం స్టాలిన్ స్పష్టం చేశారు.తమిళనాడులో డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం కీలక తీర్మానాలను ఆమోదించింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేపట్టారు. అఖిలపక్ష సమావేశంలో ప్రస్తుత లోక్‌సభలో ఉన్న 543 సీట్లనే కొనసాగించాలని తీర్మానించారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ వల్ల నష్టపోకుండా ఉండాలని, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ పక్రియపై గత కొంతకాలంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డాయి. అయితే, బీజేపీ ఈ డీలిమిటేషన్ వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని వాదిస్తోంది. అయితే, డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రధాని నరేంద్ర మోడీ లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని స్టాలిన్ కోరారు. గత 50 ఏళ్లుగా కుటుంబ నియంత్రణను పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఈ నిర్ణయం శిక్షగా మారకూడదని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ తీర్మానాన్ని ప్రధాని మోడీకి పంపడమే కాకుండా, ప్రజల్లో చైతన్యం కలిగించే చర్యలు చేపట్టనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ డీలిమిటేషన్ అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లకుండా కేంద్రంతో పోరాటానికి దక్షిణాది నాయకులు సమాయత్త మవుతున్నారు. మొత్తం మీద ఈ డీలిమిటేషన్ అంశం దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం మధ్య తీవ్ర రాజకీయం రేపే అవకాశాలున్నాయి.

నిలకడగా గాయని కల్పన ఆరోగ్యం
హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసిన వైద్యులు

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం): ప్రముఖ నేపథ్య గాయని కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని కూకట్‌పల్లి హోలిస్టిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గాయని కల్పన నిద్రమాత్రలు మింగిందని, ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామన్నారు. ఆమెకు ఇన్ఫెక్షన్ ఉండటం వల్ల ఆక్సిజన్ అందిస్తున్నామని, ప్రస్తుతం సింగర్ కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ చైతన్య తెలిపారు. మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు అపస్మారక స్థితిలో ఉన్న సింగర్ కల్పనను హాస్పిటల్‌కు తీసుకు వచ్చారని డాక్టర్ చైతన్య తెలిపారు. నిద్ర మాత్రలు ఎక్కువ తీసుకు న్నారని చెప్పారు.. మాత్రల డోస్ ఎక్కువ అవ్వడంతో.. స్టమక్ వాష్ చేసామని.. బ్రీతింగ్ సమస్యలకు పరీక్షలు చేసి.. పలమనరి సమస్యకు చికిత్స అందించామని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 12 గంటలు వెంటిలేటర్ పెట్టామని.. ప్రస్తుతం వెంటి లేటర్ తీసేసామన్నారు. లంగ్ ఇన్ఫెక్షన్ ఉందని.. ఆ సమస్యను క్లియర్ చేస్తామన్నారు. ప్రస్తుతం కల్పన ఆక్సిజన్‌పై ఉన్నారని.. రెండు మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్ చైతన్య తెలిపారు. మరోవైపు సింగర్ కల్పన కేసులో కేపీహెచ్‌బీ పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆమె నిద్ర మాత్రలు వేసుకున్నారు. దీంతో ఆమె అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. కాగా బుధవారం కల్పన స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు. హైదరాబాదులో సింగింగ్‌తో పాటు లా కూడా చేస్తున్నారు. తన పెద్ద కూతురును హైదరాబాదుకు రావాలని కల్పన కోరారని అయితే తాను హైదరాబాదుకురానని కేరళలోని ఉంటానని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో మంగళవారం ఇద్దరి మధ్య ఫోన్‌లో వాగ్వాదం జరిగినట్లు తెలియవచ్చింది. కాగా సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో ఆత్మహత్యాయత్నానికి కల్పన పాల్పడ్డారు. రోజూ వేసుకునే నిద్ర మాత్రలను ఎక్కువ మోతాదులో తీసుకున్నారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు కల్పనకు భర్త ప్రసాద్ ఫోన్ చేశారు. ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో విల్లా సెక్రటరీకి కాల్ చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కల్పనను హాస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని

మొదటిపేజీ తరువాయి..

ందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కళ్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫోటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలి పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనబై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు. సీతారామ ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారని పేర్కొన్నారు. వృథా ప్రాజెక్టు అన్నారని.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారని.. డీపీఆర్ లేదని చెప్పారు. ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. కేసీఆర్ మొక్కవోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడిందని.. 60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసిందని చెప్పారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పది లక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే దాని వెనుక బీఆర్ఎస్

తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టులు అని స్పష్టం చేశారు. మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు..దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఎపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్దా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి.

లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్దాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు.. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.. మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి 969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకొనివ్వండి.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగా మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని.. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు. 8మంది ఎంపిలున్న బిజెపి మాట్లాడదు..కాంగ్రెస్ ఎంపిలు నిలదీయడం లేదని మండిపడ్డారు.

కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా?

నవోదయ పాఠశాలలు తెస్తే పట్టించుకోరా? సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

నిజామాబాద్,మార్చి5(సాక్ష్యం): కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణకు మోడీ 7 జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆర్టెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనవారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు.

ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు.

పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

బాధ్యతలు తీసుకున్న రోజే భుజానికి ఓ క్లాత్ బ్యాగ్ తగిలించుకుని , ట్రైన్ లో సాధారణ ప్రయాణికురాలిగా హైదరాబాద్ కు రైల్వే స్టేషన్ లో దిగిపోయారు మీనాక్షి.టిపిసిసి అధ్యక్షుడు సైతం ఆమె ఎంట్రీ చూసి అవాక్కైయ్యారు.

అంతేకాదు నా బ్యాగ్ ఎవరూ మోయొద్దు, మీ ఆత్మగౌరవం తగ్గించుకోవద్దు అన్న ఏకైక కాంగ్రెస్ నాయకురాలు .ఈ తరం రాజకీయాల్లో100కు 100శాతం స్వచ్ఛమైన మచ్చలేని నేత మీనాక్షి నాటరాజన్. చూడ్డానికి ఇంత సింపుల్ గా కనిపిస్తున్న..నటరాజన్ పొలిటికల్ ట్రాక్ రికార్డ్ చూస్తే మతిపోవాల్సిందే.. మధ్య ప్రదేశ్ ఉజ్జయినీలోని బిర్లా గ్రామ్ నడ్డాలో పుట్టిన నటరాజన్.. %చీూఖ×% కార్యకర్తగా కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇచ్చి, %చీూఖ×% అధ్యక్షురాలు, మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస అధ్యక్షురాలు, బిజెపి బాహుబలి లక్ష్మీనారాయణ పాండేను ఓడించిన ఎంపీగా రికార్ట్.. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నటరాజన్ అనే బ్రహ్మాస్త్రాన్ని తెలంగాణకు పంపారు. ఆమెకు ఏంపీలు, మంత్రులు ఇలా ఎవరైనా డోంట్ కేర్ ,పార్టీ లైన్ దాటితే నిర్ధాక్షణ్యంగా గెంటేస్తామంటున్నారట. బాధ్యతలు తీసుకున్న వెంటనే తీన్ మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు. తాజాగా మెదక్ పార్లమెంట్ సమావేశంలో నేతలకు వార్నింగ్. పార్టీలో ఎవరిని విమర్శించాలన్నా అది సమావేశాల్లోనే చెప్పాలని.గొడవలు గాంధీ భవన్ గేటు దాటకూడదని. సోషల్



కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించడం వరకూ నటరాజ్ అంటే పనితోనే , పని మాత్రమే మాట్లడుతుంది. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఇటీవల కాంగ్రెస్ లో గ్రూప్ రాజకీయాలు, బహిరంగ విమర్శలు, పార్టీ పరువు తీసేలా హద్దులు దాటుతున్న నేతల తీరు ఎక్కువైయ్యింది. ఆదిలోనే గమనించి , ఇలా వ్యూహాత్మకంగా నటరాజన్ ను రంగంలోకి దించారు రాహుల్ గాంధీ. అధికారం చేయి దాటకుండా మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడితే, ఎంపీ అయిన, మంత్రులైనా ఇక ఇంటికే సాగనంపుతానంటూ కరాఖండీగా చెప్పేశారుఇలా నా బ్యాగ్ లు మోసి, నన్ను కాకాపట్టొద్దు అన్న మాటల నుంచి కాకలు తీరిన నేతలను సైతం పార్టీ లైన్ లో పెట్టడం వరకూ ఆమె పనితీరు వేరే లెవల్ అని వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలకు చెమటలు పట్టిస్తున్న మీనాక్షి నటరాజన్ స్పీడు చూసిన ప్రతిపక్షనేతలు సైతం వారెవ్వా ఏం లీడర్ భయ్యా అంటున్నారట.

టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

చురుకుగా సహాయక చర్యలు
కార్పోరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

నల్లగొండ,మార్చి5(సాక్ష్యం): నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు. కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమికి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే.. నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న రేవంత్
మాజీ మంత్రి కేటీఆర్ విమర్శ

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం): నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా

చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహవసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్దాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

నా తల్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడలేదు

ఓవర్‌డోస్ టాబ్లెట్ వేసుకున్నంది కల్పన కూతురు పోలీసులకు స్టేట్‌మెంట్

హైదరాబాద్,మార్చి5(సాక్ష్యం): కల్పన ఆత్మహత్యాయత్నంపై ఆమె కూతురు స్పందించింది. కల్పన ఆత్మహత్యాయత్నంపై సమాచారం అందుకున్న ఆమె కూతురు.. హుటాహుటిన కేరళ నుంచి హైదరాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. మరి పోలీసులకు కల్పన కూతురు ఏం చెప్పింది.. పూర్తి వివరాలు తెలుసుకుందాం. కల్పన ఆత్మహత్యాయత్నంపై ఆమె కూతురు స్పందించింది. తన తల్లి కల్పన ఆత్మహత్యాయత్నం చేయలేదని తెలిపింది. నిద్రమాత్రలు ఓవర్ డోస్ వేసుకుందన్నారు. డాక్టర్ సూచించిన నిద్రమాత్రలే వేసుకుందని వివరించింది. మానసిక ప్రశాంతత కోసం నిద్రమాత్రలు వేసుకుంటోందని కల్పన కూతురు తెలిపింది. తమ కుటుంబంలో ఎలాంటి సమస్యా లేదన్నారు.

తన తల్లి కల్పన హైదరాబాద్‌లో లా పీజీ చేస్తోందని వివరించింది. కల్పన మానసిక ఒత్తిడికి గురవుతూ, నిద్రలేమి సమస్యతో బాధపడేదని పేర్కొంది. కల్పన పెద్ద కూతురు స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. అంతకుముందు.. కేరళ నుంచి హైదరాబాద్ రమ్మంటే కూతురు రావడం లేదని కల్పన మనస్థాపనం చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. కేరళ వెళ్లిన సందర్భంలో కూడా ఈ విషయంపై ఇరువురి మధ్య గొడవలు జరిగాయట. హైదరాబాద్‌కి వచ్చిన తరువాత మరోసారి కూతురుని తన వద్దకు రావాలని కల్పన కోరిందట. అయినప్పటికీ ఆమె అంగీకరించలేద. దీంతో తన కూతురు తన మాట వినడం లేదని కల్పన మనస్తాపానికి గురైందని, అలా నిద్ర మాత్రలు వేసుకున్నట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కల్పన మొదటి భర్త కూతురు కేరళలో చదువుతోంది. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వచ్చేయాలని కల్పన ఆమెను అనేకసార్లు కోరింది. ఈ విషయంలోనూ ఇద్దరి మధ్య గొడవలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు.

బహిరంగ ప్రకటన

ఆధార్ భారత్ కాంగ్రెస్ జనతా పార్టీ పేరుతో ఒక రాజకీయ పార్టీని నమోదు చేయాలని ప్రతిపాదించబడిందని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. పార్టీ కార్యాలయం **గ్రామం & పోస్ట్ - తెలుగురాయపురం, మండలం-కలువోయ, జిల్లా -శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524343** వద్ద ఉంది. ఈ పార్టీ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29A కింద రాజకీయ పార్టీగా నమోదు కోసం భారత ఎన్నికల సంఘం న్యూఢిల్లీ కి దరఖాస్తును సమర్పించింది. - పార్టీ ఆఫీస్ బేరర్ల పేర్లు/చిరునామా ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

అధ్యక్షుడు:- ప్రకాశం వెన్నెలకంటి, తెలుగురాయపురం, కలువోయ నివాసి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524343.

ప్రధాన కార్యదర్శి:- సాయి గాయత్రి రెడ్డి రాపూరు, 2-131 నివాసి, పడమటి వీడి, తెలుగురాయపురం, కలువోయ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్-524343.

కోశాధికారి:- గిరిజా రాపూరు, 2-131 నివాసి, పడమటి వీడి, తెలుగురాయపురం, కలువోయ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524343.

ఆధార్ భారత్ కాంగ్రెస్ జనతా పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే వారు తమ అభ్యంతరాన్ని కారణాలతో సెక్రటరీ (రాజకీయ పార్టీ), ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా, నిర్వాంచన్ సదన్, అశోక రోడ్డు న్యూఢిల్లీ-110001 నోటీసు ప్రచురణ నుండి 30 రోజుల్లోపు పంపవచ్చు.

Bank of India
Relationship beyond banking

మలక్‌పేట్ బ్రాంచ్, 16-02-677/2 & 2/1, జడ్జెస్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్-500036. ఫోన్ నెం. 040-24548897/443, ఫ్యాక్స్-040-2454673

స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 03.01.2024** ప్రకారము రుణగ్రహీత **(1) మెస్సర్స్ అట్లో పెట్రో హబ్,** ఇం.నెం. 1-44 నుండి 1-55, తారా నగర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ-500019, (2) శ్రీ ముల్ల అషర్ అహ్మద్, ఇం.నెం. 16-2-22, ప్రభుత్వ ప్రెస్ వెనుకవైపు, అక్బర్‌బాగ్, మలక్‌పేట్, హైదరాబాద్-500036, (3) శ్రీ షేక్ మహమ్మద్ బటవిల్ అమూది, ఇం.నెం. 13-8, సైఫ్ కాలనీ, సాహీన్ నగర్, బాలాపూర్ మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500005 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 1,12,09,546.79 (రూపాయలు ఒక కోటి పన్నెండు లక్షల తొమ్మిది వేల ఐదు వందల నలభై ఆరు మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** (నోటీసు తేదీ వరకు ఒప్పంద బకాయిలు) **+ సాలుకు @12.35%** రేటు చొప్పున వడ్డీ, నెలవారి చెల్లింపులు + చార్జీలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు. ఈ నోటీసు **23.02.2024**న హైదరాబాద్ ఎడిషన్ ఇంగ్లీష్ మరియు తెలుగు దినపత్రికలో కూడా ప్రచురితమైంది.

సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టములోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 05 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, మలక్‌పేట్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 1,12,09,546.79 (రూపాయలు ఒక కోటి పన్నెండు లక్షల తొమ్మిది వేల ఐదు వందల నలభై ఆరు మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** (నోటీసు తేదీ వరకు ఒప్పంద బకాయిలు)లను గ్రహించే వరకు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ:

శ్రీమతి అయేష అమూది పేరున ఉండి తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మం॥, బాలాపూర్ గ్రామ పంచాయతీ, బాలాపూర్ గ్రా॥, సైఫ్ కాలనీ వద్ద సర్వే నెం. 187లోని ప్లాట్ నెంలు. 99 & 100లలో 450.00 చ॥గ॥లు, సమానమైన 376.25 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన నివాస మున్సిపల్ ఇం.నెం. 13-8 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెంలు. 115 & 116, **తూర్పు:** ప్లాట్ నెం. 101, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 05.03.2025,
ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా

జిల్లాలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

జిల్లాలోని పలు ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీ డియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.

బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పని చేయక వినియోగ దారులకు తప్పని తిప్పలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ అనంతసాగర్ సైదాపూర్ మారేపల్లి లో పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పనిచేయక వినియోగదారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ మారేపల్లి సైదాపూర్ గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పనిచేయక ఫోన్లు మాట్లాడడానికి వినియోగదారులు అంతారాయంతో సతమతమవుతున్నారు. ఇంటర్నెట్ సిగ్నల్స్ కూడా గ్రామాల్లో పని చేయక ఇళ్లలో ఫోన్లు రాక అవస్థలు పడుతున్నామని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ వినియోగదారులను పెంచాలని చూస్తున్న కింది స్థాయిలో సర్వర్ నెట్ వర్క్ పనిచేయక బిఎస్ఎన్ఎల్ వైపు వినియోగదారులు ఆసక్తి చూపకపోవడానికి బిఎస్ఎన్ఎల్ అధికారుల పనితీరు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. పది రోజులుగా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ గ్రామాల్లో రావడంలేదని ఇంటర్నెట్ అసలే పని చేయడం లేదని సైదాపూర్ బిఎస్ఎన్ఎల్ కస్టమర్లు చెబుతున్నారు. బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో మొబైల్ ఫోన్ లో ఉన్న లాభం లేకుండా పోతుందని సెల్ ఫోన్ నెట్ , సిగ్నల్స్ మరమ్మతులు చేయాల్సిన బిఎస్ఎన్ఎల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనంతసాగర్, మారేపల్లి, సైదాపూర్ లో బిఎస్ఎన్ఎల్ మెరుగుపరచాలని మొబైల్ వినియోగ దారులు కోరుతున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 5 సాక్ష్యం న్యూస్: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంపురం లో ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య తెలిపారు విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనిభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవం లో ఎంఈఓ గా అంజలి ప్రధానోపాధ్యాయులుగా రామ్ చరణ్ ఉపాధ్యాయులుగా కమల్ హాసన్, భవిత్, కావ్య, లిఖిత, క్రీస్తు మహిమ ,యజ్ఞిత, పార్థు, నవీన్, బాలు ,సాత్విక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య, గుర్రం వెంకన్న, ప్రసన్న వాణి, రాజేశ్వరి, క్రాంతి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

* యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 5 సాక్ష్యం న్యూస్: ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9,302 మంది ఇంటర్ విద్యార్థులు వుండగా, ప్రథమ సంవత్సరం 4,392 మంది,ద్వితీయ సంవత్సరం 4,910 మంది విద్యార్థులు మొత్తం 20 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.ఈ 20 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా,చల్లని త్రాగునీరు తో పాటు పరీక్ష కేంద్రానికి ఒక డాక్టర్ ను నియమించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రైవేటు గవర్నమెంట్ విద్యార్థులను తేడా లేకుండా అందర్నీ సమానంగా పరీక్షా కేంద్రాల్లో హాజరయ్యే విద్యార్థులందరినీ సమానంగా చూడాలని వీరబాబు డిమాండ్ చేశారు.

తాగునీటి సమస్యపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*ప్రతి నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలి... అవసరమైన చోట్ల అధనపు పైప్లైన్లు, అధనపు ట్యాంకులు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి...

నారాయణఖేడ్ మార్చ్ 5 (సాక్ష్యం న్యూస్ నారాయణఖేడ్: తాగునీటి సమస్యపై అధికారులు ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కోరారు. బుధవారం నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో ఎండా కాలంలో నీటి ఎద్దడి ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, తాను ఈఎన్సీని కోరానన్నారు. ఈమేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉం డడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరం చ పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు ఎన్నూట్ గ్రామాలకు నీటిని సరఫరా..

అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణ

* ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ, ఈ అవకాశాన్ని
* సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 5 సాక్ష్యం న్యూస్: అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని,క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ ఈ అవకాశం తెలిసే విధంగా ప్రచారం టామ్ టామ్, నిర్వహించాలని అధికారులకు సూచించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల,) (రెవెన్యూ)అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాన్నారు,2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు.అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మునిసిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయి కిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి 5 మార్చ్ సాక్ష్యం: నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోనిమెదక్ జిల్లా కేంద్రం లో బాలుర జూనియర్ కళాశాల మరియు టీజీర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు -6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180 మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాల వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉంది

* ఆదివాసి యువత మేలుకో.
* కారం సీతారామన్న దొర ఢిల్లీ బాబు అధ్యక్షులు
* జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి ఆదివాసి జాగృతి

బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 5 : ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలు తెగల అస్థిత్వానికి చిహ్నాలని,ఈ సంస్కృతీ, సాంప్రదాయాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందుతూ ప్రత్యేకమైన నమ్మకాలు, ఆచారాలు మరియు కట్టుబాట్లను కలిగి ఉన్నాయని, తరతరాలుగా గిరిజన తెగల పెద్దలు కాపాడుకుంటూ వచ్చారని, గిరిజనయువత మేల్కొని ఆచారాలుసంస్కృతీ సాంప్రదా యాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, లేనిపక్షంలో గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి ఆదివాసి జాగృతి అధ్యక్షులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) పేర్కొన్నారు.భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా, గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు వైవిధ్యమైనవి, సంపన్నమైనవి మరియు పురాతన మైనవని, ప్రతి తెగకు ప్రత్యేకమైన జీవన విధానా లు,నమ్మకాలు, ఆచారాలు కలిగి ఉన్నాయన్నారు ఆదివాసీ తెగల జీవన విధానం పర్యావరణంతో మమేకమై స్నేహపూ ర్వక మనుగడను సాగిస్తూ ఉంటుందన్నారుఆదివాసీలు తమ సంస్కృతిని తరచుగా కథ, పాట నృత్యం వంటి మౌఖిక సంప్రదాయాల ద్వారా వారి చరిత్ర నమ్మకాలను గుర్తు చేసుకుంటారన్నారు,ప్రకృతి పట్ల ప్రగాఢమైన గౌరవాన్ని కలిగి పర్యావరణం - అడవులతో సామరస్యంగా జీవించాలని నమ్ముతారని సీతారామన్న దొర అన్నారు. ఎన్ని బేధాభిప్రాయాలు ఉన్న నిర్ణయాలు మాత్రం వ్యక్తుల కంటే తెగల సమూహం,పెద్దల ద్వారా తీసుకోబడతాయని, జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, సాంప్రదాయ జ్ఞానం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రస్తుత కాలంలో గిరిజన సంస్కృతీ-సాంప్రదాయాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, వీటిలో ముఖ్యమైనవి వలసలు, స్థానభ్రంశం, మత మార్పిడిలతో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు అణచివేతకుగురవుతున్నాయ ని,ఆదివాసీల సంస్కృతి,సాంప్రదాయ దోపిడీలను అడ్డుకుం టామని, ఆదివాసీల సంస్కృతి పరిరక్షణలో భాగంగాఆది వాసి జాగృతి పనిచేస్తుందని,ఆదివాసీల ఇలావేల్పులు, గ్రామదేవతల పండుగలు, గ్రామ సాంప్రదాయ పండుగల సమ్మేళనం కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ఈ సంద ర్భంగా కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) తెలిపారు.

మండల స్థాయిలో హబ్‌లను ఏర్పాటు చేయాలి

గ్రామస్థాయిలో స్పోకు లనుఏర్పాటు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి05 ,(సాక్ష్యం న్యూస్), మండల స్థాయిలో హబ్ లను, గ్రామస్థాయిలో స్పోకులను ఏర్పాటు చేయాలని డిఆర్డిఓ ,ఏపీఎంఎస్ అన్నారు .బుధవారం సీఈవో ,ఎస్ ఇ ఆర్ పి హైదరాబాద్ వారుఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా చేపట్టవలసిన పనులలో ఎస్ హెచ్ జి బ్యాంకు లింకేజి 2024-25 సంవత్సరంలో చేపట్టవలసిన లక్ష్యాలను వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రివ్యూ 22 మండలాల ఏపీ ఎం ఎస్ ,సి సి ఎస్ తో నిర్వహించడం జరిగిందన్నారు. యూ డి ఐ డి పోర్టల్ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతుందన్నారు. ఈ పోర్టల్ పై డి ఆర్ డి ఓ పూర్తీ సమాచారాన్ని అందించటం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరిలు ,వివో ఏ లకు యు డి ఐ డి పై ఓరియంటేషన్ ఇవ్వవలసిందిగా తెలియచేశారు. ఎస్హెచ్జి బ్యాంకు లింకేజి -2024-25 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా 457.67 కోట్లకు గానురూ .416.34 కోట్లు 90 శాత ప్రగతి సాధించటం జరిగిందన్నారు. 8 మార్చి 8మహిళా దినోత్సవంసందర్భంగా బాలన్స్ టార్గెట్ రూ .41 కోట్లకు ఇందులో 50 శాతం రూ .20.50 కోట్లు ఎట్టి పరిస్దితిలోను 8 మార్చి -2025 లోపు బ్యాంకు లింకేజి చేయవలసిందిగా, బాలన్స్ రూ.29 కోట్లు ఎం సి పి లు సబ్మిట్ చేసి ఉన్నందున ఇందులో రూ .20 కోట్లు చేయాలనీ ఆదేశించారు. 2024-25 స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ త్వరగా కుట్టే విధంగా మండలం నుండి 6 మంది మహిళా టైలర్ లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరూ మండలాలలోని, గ్రామాలలోని మహిళా టైలర్ లకు శిక్షణ ఇస్తారు, శిక్షణ తీసుకున్న వారు స్కూల్ వారిగా కొలతలు తీసుకోవాలని తెలియచేశారు. మండల స్థాయిలో హబ్ లను ఏర్పాటు చేయాలనీ, గ్రామ స్థాయిలలో స్పోక్ లను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా యందలి స్త్రీనిధి రికవరీ శాతాన్ని కూడా పెంచవలసిందిగా తెలియచేశారు. ఈ వీసిలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఎల్డిఎం బ్యాంకు, బ్రాంచ్ వారిగా జిల్లా లో ఎదురయ్యే సమస్యలపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఐబి ,డిపిఎంబిఎల్, డి పి ఎం ఎస్ ఎస్, ఏపీఎంఐబి, ఏపిఎం ఎస్ఎస్ ,తదితరులు, పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

సాక్ష్యం (పాపన్నపేట మార్చి 5) మండల పరిధిలోని ఎల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల విద్యాధికారిగా బద్దిగారి మనస్విని, ప్రధానోపాధ్యాయులుగా ఎముడాల సహస్ర, ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థిని విద్యార్థులు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దత్తు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ గౌడ్, ఉపాధ్యాయ సిబ్బంది వరలక్ష్మి, నాగరాణి, జయవర్ధన్ సింగ్, కాంప్లెక్స్ సిఆర్పి మహేశ్వరి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ రేణుక,సిబ్బంది మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొడపాక పాఠశాలలో స్వయం పాలన

సాక్ష్యం (పాపన్నపేట, మార్చ్ 5) పాపన్నపేట మండల పరిధిలోని కోడపాక ఉన్నత పాఠశాల లో స్వపరిపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో. డి ఈ ఓ గా గగన, ఎంఈఓ గా మానస, హెడ్మాస్టర్ గా నిరీక్షణ, పనిచేయగా శృతి, హరిప్రియ, వికాస్, ప్రభాకర్, నవదీప్,మేఘన, కృష్ణ, ప్రవీణ్, గణేష్, విష్ణు, శాంసన్, శృతిక ఉపాధ్యాయులుగా పనిచేశారు. వీరి పనితీరును పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు ప్రవీణ్, నాగేశ్వరరావు, రమణ, వెంకటరెడ్డి, కె.వి.ఆర్ నాయుడు, జ్యోతి, రమేశ్, దత్తాత్రి,లక్ష్మినారాయణ,చంద్రశేఖర్ గౌడ్, ప్రసాద్ పరిశీలించారు.

విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలీ

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి): మెదక్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 17 నందు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలని కాలనీవాసులుబుధవారం అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నామని ఈ సబ్ స్టేషన్ వలన సుభాష్ నగర్ కాలనీ వాసులకు ప్రమాదం ఉందని , ఈ సబ్ స్టేషన్ మరొక స్థలంలో మార్చి నిర్మాణం చేపట్టాలని ,ఈ స్థలంలో స్కూల్ గాని రెసిడెన్షియల్ స్కూల్ గాని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జి పోచయ్య , కే మహిపాల్ , ఆర్ గోపాల్ , జి గణేష్ , ముస్తఫా , ఫెరోస్ ఇతరులు పాల్గొన్నారు.



విద్య చీకటి నుండి వెలుగులోకి తీసుకువెళ్లే ఉద్యమం ..

*** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి..**
పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పోరిక ...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 05,(సాక్ష్యం న్యూస్), విద్య చీకటి నుండి వెలుగులోకి తీసుకు వెళ్లే ఉద్యమమని ,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు .బుధవారం ఆయన భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని తెలిపారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి విజయం సాధించాలన్నారు. అనంతరం ఆయన రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్న రైతులు

ములుగు ప్రతినిధి మార్చి 05 సాక్ష్యం న్యూస్: తాము పండించుకున్న యాసింగి పంటకు వేసవి కాలం కారణంగా మా ఊరిలో ఉన్న చెరువు నీటి మట్టం తగ్గడం వల్ల మా పంటలు ఎండిపోతాయనే బయంతో మన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కి ఇటీవలే విన్నపించడం జరిగింది.పేద రైతులకోసం నిత్యం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న మా సీతక్క మా కోసం చేసే పనులు మేము జీవితాంతం మరచిపోలేని విధంగా ఉందని వాపోతున్నారు.మేము ఎల్లపుడూ ఎంతో మర్యాదగా చూసుకునే మా సీతక్క మా కోసం ఇంత చొరవ చేసుకుని మా కోసం నీటిని విడుదల చేయడం చాలా సంతోషం అని గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.మా ప్రాంతం రైతుల కోసం ఎంతో ప్రయత్నం చేసిన నాయకులకు,అధికారులకు , మా హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారూ

ఉన్నత శిఖరాలను అధిరోహించడమే మా లక్ష్యం

- డిఈఓ గా పంతం రోహన్,హెచ్ ఎం సుష్మిత

(సాక్ష్యం న్యూస్) మార్చి 05 దంతాలపల్లి ప్రతినిధి మండలంలోని వేములపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వారు వ్యవహరించిన తీరు ఎంతో చూడచక్కగా ఉన్నది,ఇందులో భాగంగా డిఈఓ గా వ్యవహరించిన విద్యార్థి పంతం రోహన్ మాట్లాడుతూ...స్వయం పరిపాలనా సందర్భంగా ఈ బాధ్యత నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి,ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే మా లక్ష్యం అని అన్నారు, అదే విధంగా మా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు,ఈ అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యాని ఊధ్యాయులు వెంకన్న,మల్లయ్య, అనిల్,భవాని,రజితలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా గుండగాని సుస్మిత, ఉపాధ్యాయులుగా తేజశ్విని దీపిక,అభినయ్, తేజస్,మనోహార్,మణికంఠ సూద్దార్థ,సాక్షత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను వ్యతిరేకించండి

డాక్టర్ కొండా నాగేశ్వర్

ఉస్మానియా యూనివర్సిటీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను అందరూ వ్యతిరేకించాలని ఓయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని చెప్పారు. యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్‌లో సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యూజీసీ నూతన నిబంధనల ద్వారా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందన్నారు. ఇది పూర్తిగా యూనివర్సిటీల విధ్వంసానికి, రాజకీయ జోక్యానికి ఆద్యం పోసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకంలో నూతన ముసాయిదా ప్రకారం వ్యాపారవేత్తలు, పరిపాలన అనుభవం లేని వారు వైస్ ఛాన్సలర్ అయ్యి వర్సిటీలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తారని ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలను యూనివర్సిటీలలో జొప్పించేందుకు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని వివిధ రూపాలలో ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. విద్యాలయాలను కాషాయ కేంద్రాలుగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోకపోతే భవిష్యత్తులో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష లా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానం తీసుకురావడం వలన బాల కార్మిక వ్యవస్థను పెంచి పోషించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల సామర్థ్యం, ప్రమాణాలు పెరిగేందుకు ఇది ఎంత మాత్రం ఉపయోగపడదని అభిప్రాయపడ్డారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు, కేంద్ర ప్రభుత్వం 10 శాతం నిధులు, దేశ జీడీపీలో ఆరు శాతం నిధులను కేటాయించి అట్టడుగు వర్గాల నుంచి ప్రతి ఒక్కరికి విద్య అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.. దాన్ని పక్కనపెట్టి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకోకుండా డిటెన్షన్ విధానం తీసుకువచ్చి తిరిగి 50 సంవత్సరాలు వెనుకకు తీసుకువెళ్లడమే అవుతుందని అన్నారు.

తెలంగాణలో రానున్న రెండు రోజులు తగ్గనున్న ఎండలు

హైదరాబాద్ : ఈ ఏడాది వేసవి పారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. వేసవి ప్రారంలోనే ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. వేసవి ఆరంభంలోనే 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రతాపానికి అతలాకుతలమవుతున్న ప్రజలకు వాతావరణ నిపుణులు చల్లటి కబురు చెప్పారు.రాబోయే 48 గంటలు తెలంగాణలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో టెంపరేచర్ తక్కువ స్థాయిలో నమోదు అవుతుందన్నారు. తద్వారా రాత్రి ఉక్కపోత నుంచి ప్రజలు కాసా ఉపశమనం పొందుతారన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలో బుధవారం రాత్రి నుంచి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఉదయం, రాత్రి వేళల్లో వాతావరణం చల్లగా ఉంటుందని అంచనా వేశారు.



ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్ అంటే ఏమిటి..?



కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలంటే ఏం చేయాలి..?

మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడి హార్ట్ ఎటాక్ సంభవిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. హార్ట్ ఎటాక్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొలెస్ట్రాల్ ఎక్కువగా చేరడం అనేది ఇందుకు ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మనం పాటించే ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్తమైన జీవన విధానం వల్లే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతుంటాయి. ఈ క్రమంలోనే కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నవారు ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలను అసలు తినకూడదు.

బ్రేక్‌ఫాస్ట్..

నిత్యం ఉదయాన్నే చాలా మంది ఇడ్లీ, దోశ వంటివి తింటుంటారు. వీటిని అధికంగా తింటే శరీరంలో పిండి పదార్థాలు ఎక్కువగా చేరుతాయి. ఇవి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. కనుక ఉదయం ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలి. ముఖ్యంగా కోడిగుడ్లను తీసుకోవాలి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలను తినడం తగ్గించాలి. వీటి వల్లే కొలెస్ట్రాల్ అధికంగా పేరుకుపోతుంది. మద్యం సేవించడం మానేయాలి. ధూమపానం చేయకూడదు. ఉప్పును తగ్గించాలి. సర్వ రోగాలకు ఇదే ప్రధాన కారణం కనుక ఉప్పును తీసుకోవడాన్ని తగ్గించాలి. ఇక కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు ఈ జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు పలు ఆహారాలను నిత్యం తీసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్..

మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి చెడు కొలెస్ట్రాల్ కాగా దీన్నే ఎల్‌డీఎల్ అంటారు. ఇంకొకటి మంచి కొలెస్ట్రాల్. దీన్నే హెచ్‌డీఎల్ అంటారు. ఎల్‌డీఎల్ తగ్గాలంటే హెచ్‌డీఎల్ పెరగాలి. ఇందుకు హెచ్‌డీఎల్‌ను పెంచే ఆహారాలను తినాలి. హెచ్‌డీఎల్‌ను పెంచేందుకు యాపిల్ పండ్లు ఎంతగానో దోహదం చేస్తాయి. రోజుకు ఒక యాపిల్‌ను తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. ఆ మాట అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. రోజుకు ఒక యాపిల్‌ను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడడడమే కాదు, కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా ఎల్‌డీఎల్ తగ్గి హెచ్‌డీఎల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

ఆహారాలు..

బీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎల్‌డీఎల్‌ను తగ్గించుకోవచ్చు. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. అలాగే బ్లాక్ టీ లేదా గ్రీన్ టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గడమే కాదు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఈ రెండు రకాల టీలను రోజూ తాగుతుంటే అధిక బరువు తగ్గుతారు. హెడీఎల్ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే వెల్లుల్లిని కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఎల్‌డీఎల్‌ను తగ్గించి హెచ్‌డీఎల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

వాల్ నట్స్‌తో ఎన్నో పోషకాలు

మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్ ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..

వాల్ నట్స్‌లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..

వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కొబ్బరి నీళ్లు మేలు చేస్తాయని అధికంగా తాగుతున్నారా..?

కొబ్బరి నీళ్లను తాగడం వల్ల మన శరీరానికి ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ప్రకృతి మనకు సహజసిద్ధంగా అందించిన మధురమైన పానీయం కొబ్బరి నీళ్లు. వీటిని సీజన్లతో సంబంధం లేకుండా ఎప్పుడైనా సరే తాగుతుంటారు. కొబ్బరి నీళ్లు మనకు వేసవిలో దాహాన్ని తీర్చడమే కాదు, ఎండ దెబ్బ బారిన పడకుండా చూస్తాయి. కొబ్బరి నీళ్లను వేసవిలో తాగడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. అలాగే వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొబ్బరి నీళ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మోతాదులోనే తాగాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో కొబ్బరి నీళ్లను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా అనారోగ్య సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్లను రోజూ తాగే వారు కచ్చితంగా జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది.

మోతాదులోనే తాగాలి..

కొబ్బరి నీళ్లను తాగితే మనకు తాజాదనపు అనుభూతి కలుగుతుంది. శరీరానికి కొత్త శక్తి వచ్చినట్లు అయి ఉత్తేజంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. అయితే మెడికల్ మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ జమాల్ ఎ.ఖాన్ చెబుతున్న ప్రకారం.. కొబ్బరి నీళ్లను రోజూ మోతాదుకు మించి తాగితే అందులో ఉండే పొటాషియం గుండెకు హాని చేస్తుందని అంటున్నారు. కొబ్బరి నీళ్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ వాటిల్లో పొటాషియం, సోడియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. కనుక కొబ్బరి నీళ్లను మోతాదుకు మించి తాగితే ఆరోగ్యానికి హాని కలుగుతుందని అంటున్నారు. కొబ్బరి నీళ్లను ఎవరైనా సరే మోతాదులోనే తాగాల్సి ఉంటుంది. కొబ్బరి నీళ్లను అధికంగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం లెవల్స్ పెరిగిపోయి హైపర్ కలేమియా అనే సమస్య వస్తుందని అంటున్నారు. దీని వల్ల గుండె అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. కొందరికి ప్రాణాంతక పరిస్థితులు సంభవించే అవకాశాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

వీరు తాగకూడదు..

వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లను తాగకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. కిడ్నీ సంబంధ సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లను తాగకపోవడమే మంచిది. లేదంటే కొబ్బరి నీళ్ల కారణంగా శరీరంలో చేరే పొటాషియంను కిడ్నీలు బయటకు పంపించలేకపోతే అప్పుడు కిడ్నీలపై భారం పడుతుంది.

కనుక ఈ సమస్య ఉన్నవారు కొబ్బరి నీళ్లను తాగకూడదు. అలాగే శస్త్ర చికిత్స చేయించుకుంటానికి 2 వారాల ముందు కానీ 2 వారాల తరువాత కానీ కొబ్బరి నీళ్లను తాగవద్దని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే వీటిల్లో ఉండే పొటాషియం కారణంగా రక్తపోటు నియంత్రణలో ఉండదు. దీని వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.



ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

వాటిని మారుస్తున్నారా?

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

మేకప్ తొలగించుకోకపోయినా..!

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

జుట్టుకు దట్టంగా నూనె!

కొంతమంది ఉదయాన్నే తలస్నానం చేయచ్చన్న ఉద్దేశంతో.. రాత్రి పడుకునే ముందే జుట్టుకు నూనె పెడుతుంటారు. అయితే ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదంటున్నారు. ఫలితంగా మొటిమల ముప్పూ తప్పుతుందంటున్నారు.

వాతావరణమూ ముఖ్యమే!

కొంతమందికి బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే నిద్ర పడుతుంది.. మరికొందరు ఏ కాలమైనా ఏసీ వేసుకొని పడుకుంటారు. నిజానికి నిద్రించే సమయంలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. గాల్లో తేమ ఎక్కువగా ఉండడం, గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోవడం వల్ల.. చర్మం ఎక్కువ సీబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జిడ్డుదనం పెరిగిపోయి మొటిమలొస్తాయి. అదే చల్లటి వాతావరణం ఉంటే.. చర్మం పొడిబారిపోతుంది. ఫలితంగా చర్మాన్ని తేమగా మార్చుకోవడానికి ఎక్కువ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కూడా చర్మం జిడ్డుగా మారి మొటిమల సమస్య వేధిస్తుంది. కాబట్టి పడకగదిలోని వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే ఏసీలు, హ్యూమిడిఫైయర్ల వినియోగం ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు.నిపుణులు.వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీ వంటివి తాగకపోవడం; చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోకపోవడం, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల నైట్ క్రీమ్‌లు వాడడం.. ఇలాంటి అలవాట్ల వల్ల కూడా మొటిమలకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

కారణాలు గుర్తించాలి!

అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది.అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది. మెరుగైన విద్య లేదా ప్రాంతాలు మారేటప్పుడు కొందరు పిల్లలు ఇలా బడి విషయంలో అయిష్టత చూపించడానికి కారణాలు అనేకం అంటున్నారు నిపుణులు.

అప్పటివరకు అలవాటైన ఉపాధ్యాయులు, వాతావరణం, స్నేహితులను వదిలి వెళ్లడమంటే పిల్లల్లో తెలియని బాధ మొదలవుతుంది. కొత్త బడి, అక్కడి వాతావరణంవంటివి ఎలా ఉంటాయో అనే సందేహం వాళ్లలో భయాన్ని కలిగిస్తుంది. దీంతో అక్కడ చేరడానికి తీవ్ర అనాసక్తి ప్రదర్శిస్తారు. వెళ్లం అంటూ మారాం చేస్తారు. ఆ తర్వాత కూడా కొత్త స్కూల్‌కి వెళ్లాల్సి వచ్చిందంటే వాళ్లలో ఒత్తిడి మొదలవుతుంది. అంతేకాదు, గతంలో స్కూల్ మారినప్పుడు తోటిపిల్లలు చేసిన ర్యాగింగ్, కొత్త టీచర్స్ పెట్టిన పరీక్షలువంటివన్నీ గుర్తొస్తాయి. ఈ ఇబ్బందులు తిరిగి ఎదురవుతాయని ఆందోళనకు లోనవుతారు. అలాగే తన పాత స్నేహితులను మిస్ చేయడం, అటువంటివాళ్లు కొత్త ప్రాంతంలో ఉండరేమో అనుకుంటూ నిరాశపడతారు. ఇవన్నీ వాళ్లను సోషల్ యాంగ్జైటీకి గురయ్యేలా చేస్తాయి. ఇది వాళ్లను చదువులో వెనకబడేలా చేయడమే కాదు, శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి లోనవడానికీ కారణమవుతుంది.

అవగాహనతో...

పిల్లలెందుకు కొత్త స్కూల్ అంటే అయిష్టత చూపిస్తున్నారని పెద్దవాళ్లు ఆలోచించాలి. వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. సమస్య ఏంటో చెప్పమని పూర్తిగా వినాలి. ఆ తర్వాత కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యేలా చెప్పాలి. మెరుగైన విద్య కోసం లేదా ఉద్యోగరీత్యా ప్రాంతం మారాల్సి వస్తోందన్న విషయాన్ని వివరించాలి. అంతేకాదు, ఇష్టం లేకుండా పిల్లలను కొత్త స్కూల్‌కు బలవంతంగా తీసుకెళ్లకుండా, దానికన్నా ముందు ఆ బడిపై అవగాహన కలిగించాలి. అక్కడి వాతావరణాన్ని అలవాటు చేయడానికి ప్రయత్నించాలి. ఉపాధ్యాయులను కలిసి మాట్లాడి వాళ్ల గురించి పిల్లలకు చెప్పాలి. కొత్తప్రాంతంలోనూ మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చనే ధైర్యాన్నివ్వాలి. దీంతో వాళ్లలో ఆసక్తి కలగడం మొదలవుతుంది. అలాగే పాత స్నేహితులను మరవకుండా కమ్యూనికేట్ చేయించడం మంచిది. అంతేకాదు, స్కూల్‌లో చేరిన తరువాత కూడా ఆ వాతావరణంలో పిల్లలు యిమిడిపోయారా లేదా అనేది చెక్ చేసుకుంటూ ఉంటే చాలు.

పిల్లల పెంపకంలో.. ఏనుగుల్ని చూసి నేర్చుకోవాలట..!

ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు.ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు. ఇది పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లల మార్కులు, ఆటల్లో పెర్ఫార్మెన్స్ ఎలా ఉన్నా.. వారికి తామున్నామన్న భరోసా కల్పించడం, ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటారు. మరి, దీనివల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని అతి గారాబం చేస్తే.. మరికొందరు తమ పిల్లలే చదువులో ముందుండాలనుకుంటారు.. ఇంకొందరిని ఆటల్లో ప్రోత్సహిస్తుంటారు. అయితే వీటన్నింటి కంటే పిల్లలకు తమ తల్లిదండ్రులు ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. వారి భావోద్వేగాల్ని అర్థం చేసుకొని దానికి తగ్గట్లు నడుచు కుంటే.. ఇద్దరి మధ్య అనుబంధం దృఢమవడంతో పాటు.. పిల్లలూ మంచి వ్యక్తులుగా ఎదుగుతారంటున్నారు. ఇందుకు 'ఎలిఫెంట్ పేరెంటింగ్'నే ఉదహరిస్తున్నారు.

పిల్లలకు తోడూ-నీడగా!

ఏనుగుల్ని పరిశీలిస్తే.. అవి వాటి పిల్లల్ని ఎంతో ముద్దు చేస్తాయి. ఎప్పుడూ వాటికి దగ్గరగా ఉంటూనే వాటిని సంరక్షిస్తుంటాయి. ఇలా పిల్లల్ని మన రక్షణ వలయంలో ఉంచుకోవడం వల్ల వారిలో ఒక రకమైన ధైర్యం అలవడుతుంది. దీనివల్ల జీవితంలో ఎలాంటి ఆపద వచ్చినా వారు ధైర్యంగా ఎదుర్కోగలుగుతారంటున్నారు నిపుణులు.

గున్న ఏనుగు తన తల్లితోనే కాదు.. ఇతర ఏనుగులతోనూ ప్రేమగా ఉంటుంది. ఇందుకు ఆ పిల్ల ఏనుగు తల్లే కారణం. ఎందుకంటే తల్లి ఏనుగు చిన్న వయసు నుంచే తన పిల్లల్ని ఇతర ఏనుగులతో కలిసిపోయేలా ప్రోత్సహిస్తుందట! ఇలా మనమూ మన పిల్లల్ని.. మన బంధువులు, స్నేహితులతో కలుపుగోలుగా ఉండడం నేర్పితే.. వారిలో సామాజిక నైపుణ్యాలు అలవడతాయంటున్నారు. ఇది నలుగురిలోనూ దూసుకుపోయే శక్తిని వారికి అందిస్తుందంటున్నారు.

చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రులే కాదు.. వాళ్ల గ్రాండ్‌పేరెంట్స్ పాత్ర కూడా కీలకమే! కాబట్టి ఎలాగైతే పిల్ల ఏనుగులు వాళ్ల కుటుంబంతో గడిపే అవకాశం వాటి తల్లులు తమకు ఇస్తాయో.. అలాగే మన పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తలు, మామలు, ఇతర కుటుంబ సభ్యులతో గడిపేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల అనుబంధాల విలువేంటో చిన్నారులు తెలుసుకోగలరని చెబుతున్నారు.

ఏనుగులు తమ తోటి జంతువులు చేసే పనుల్ని సునిశితంగా పరిశీలిస్తాయట! ఈ క్రమంలోనే పిల్ల ఏనుగులు చాలా విషయాలు నేర్చుకుంటాయట! కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి అలవాటును అలవర్చాలంటున్నారు నిపుణులు. ఎప్పుడూ మొబైల్స్‌తో గడపడం కాకుండా.. పుస్తకాలు చదవడం, ఇతర మంచి పనుల్ని తాము చేస్తూ.. పిల్లలూ చేసేలా ప్రోత్సహించాలంటున్నారు. ఫలితంగా పిల్లలకు మంచి నడవడిక అలవడుతుంది.

ఏనుగులు ఎంత ఓపిగ్గా, ప్రశాంతంగా ఉంటాయో మనం చూస్తుంటాం. తల్లి ఏనుగులోని ఈ లక్షణాల్నే పిల్ల ఏనుగులూ పుణికిపుచ్చుకుంటాయి. ఇదే విధంగా పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటూ, పిల్లలు చెప్పేది ఓపిగ్గా వింటూ.. వారి సమస్యలు తీర్చాలి. అప్పుడే వాళ్లూ ఏదీ దాచుకోకుండా పంచుకోగలుగుతారు. ఈ పారదర్శకత పేరెంట్స్‌కి-పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే ఓపిక, ప్రశాంతత.. పిల్లలూ భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తాయి.

ఏదైనా జంతువు ఒక్క ఏనుగు మీద దాడి చేస్తే.. అన్ని ఏనుగులు గుమిగూడి ప్రతిదాడి చేయడం కొన్ని వీడియోల్లో చూస్తుంటాం. ఇలా కుటుంబంలోనూ అందరూ సమష్టిగా ఉండడం వల్ల ఎలాంటి ఆపదనైనా కలిసికట్టుగా ఎదుర్కోవచ్చని పిల్లలకు అర్థమవుతుంది. కాబట్టి పిల్లల ముందు భార్యాభర్తలిద్దరూ కీచులాడుకోవడం కాకుండా.. స్నేహితుల్లా మెలగాలి. దీనివల్ల వారూ పెద్దయ్యాక వారి భాగస్వామితో ప్రేమగా ఉండగలుగుతారు.

అతి వద్దు!

అయితే ఏనుగుల్ని చూసి నేర్చుకోమన్నారు కదా అని.. ఎప్పుడూ పిల్లల వెంటే ఉంటూ వారిని అతి గారాబం చేయడం, ప్రతి విషయంలో వారిని అదుపు చేసి వారి స్వేచ్ఛను హరించడం, ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహించకపోవడం.. వంటి పొరపాట్లు అస్సలు చేయకూడదంటున్నారు నిపుణులు. దీనివల్ల వాళ్లు మరీ సున్నిత మనస్కులుగా తయారయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. కాబట్టి మనం నేర్పే ఏ విషయమైనా వారిలో అభద్రతను తొలగించి.. ధైర్యంగా ముందుకు సాగేలా ఉండాలంటున్నారు.

నేలపైనే కూర్చొని తినాలట!



ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

కండరాలు దృఢంగా!

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుంది. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

జీర్ణక్రియ సాఫీగా..

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

బరువు తగ్గచ్చు..

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

బంధాలు పటిష్టం..

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది. ఇది పరోక్షంగా అనుబంధాల్నీ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.అయితే నడుమునొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం.. వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలు!

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

ములుగు ప్రతినిధి మార్చి 05సాక్ష్యం న్యూస్

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్

రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25% తగ్గింపు వర్తిస్తుంది అని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ ఐ లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి మార్చి 05సాక్ష్యం న్యూస్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా

అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

అధిక లోడ్ తొ ఇసుక అక్రమంగా తరలింపు

ఓవర్ లోడ్ లారీ పట్టుకున్న అధికారులు

ములుగు ప్రతినిధి మార్చి 05సాక్ష్యం న్యూస్

అధిక లోడ్ తొ ఇసుక అక్రమంగా భద్రాద్రి కొత్త గూడెం నుండి తరలిస్తుండగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి లో రెవెన్యూ అధికారులు జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. పోలీస్ సిబ్బంది లక్ష్మన్నాయక్ లక్ష్మాన్ నాయక్. ఓవర్ లోడ్ లారీ పట్టుకున్నారు. ముందుగా వే బ్రిడ్జి వద్ద తూకం వేయగా అధిక లోడింగ్ గుర్తి%శీ%చిన అధికారులు లారీ నీ అదుపులోకి తీసుకుని ఉన్నత అధికారులకు సమాచారం అందించి లారీ నీ స్థానిక ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇసుక తరలింపులో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ. పోలీసు సమిష్టిగా ఔట్ చెక్ పోస్ట్ చిన్న బోయినపల్లి వద్ద ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమార్కుల గుండెలో రైళ్ళు పరిగెడుతున్నాయి. అధికారులు సమన్వయంతో పని చేస్తు వరుస తనిఖీలు చేయడం తొ అక్రమ ఇసుక తరలింపు కొంత తగ్గు ముఖం పడుతుంది నీ ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

సమానత్వంతోనే సమాజ పురోగతి

మహిళా క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి. మహిళా క్రీడలను ప్రారంభం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి మార్చి 05 సాక్ష్యం న్యూస్ : ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి

మంచి కాదని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు . వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక దృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు, అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు. ఆటలు. పోటీలు నిర్వహించారు . .షటిల్ . స్కిప్పింగ్ . చెస్ , .క్యారమ్. లెమన్ స్పూన్ గన్ని బ్యాగ్స్ మ్యూజికల్ చైర్ బెలూన్స్ ఆట ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష , టి జి ఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, టి ఎన్ జి ఓ బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు.

పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి.

జిల్లాలో 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

పది వార్షిక పరీక్షలకు 3134 మంది విద్యార్థులు

విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగా చేరుకోవాలి.

అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

ములుగు ప్రతినిధి మార్చి 05 సాక్ష్యం న్యూస్ జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

సంబంధిత అధికారులను ఆదేశించారు.బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు . పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీమ్

జిల్లాలోని విద్యాసంస్థలలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు.

గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు,05 పెట్టి కేసులు నమోదు.

వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల జిల్లా::

జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పొక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,05 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని,

జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

దళితుల ను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ పార్టీ

రాష్ట్రంలో ఎక్కడ లేని రాజకీయ అణచివేత,కుల వివక్షత నారాయణఖేడ్ లో తీవ్రంగా ఉంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ డిమాండ్

నారాయణఖేడ్ మార్చ్ 05,(సాక్ష్యం న్యూస్)

నారాయణఖేడ్: నియోజకవర్గ%శీ%లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సి సామాజిక వర్గానికి రిజర్వు అయినా కారణంగానే ఏండ్లు గడుస్తున్నా భర్తీ చేయడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపీ సురేష్ శెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి లకు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వీళ్ళ పక్కన కూర్చోవడం వీరికి ఇష్టం లేదు.ఎస్సి కులాన్ని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచాలనే కుల వివక్షత.నారాయణఖేడ్ నియోజకవర్గం లో దళితుల ను రాజకీయంగా అణచివేయడ%శీ% వివక్షత లో భాగమే

కాబట్టి,దళితులపై కుల వివక్ష చూపిస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే లపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర%శీ% లో అన్ని నియోజకవర్గలలో మార్కెట్ కమిటీ చైర్మన్ లను నియమిస్తే నారాయణఖేడ్ లో మాత్రం నియమించలేదు.జనాభా దమాషా ప్రకారం మాదిగ సామాజిక వర్గం జనాభా దాదాపు యాభై వేలు ఉన్నది.మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో రాబోయే స్థానిక ఎన్నికలలో మాదిగల సత్తా కాంగ్రెస్ పార్టీ కి రుచి చూపిస్తామని అలిగే జీవన్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

వ్యవసాయ నిధుల కోత పై నిరసన.. వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల దహనం

(సాక్ష్యం న్యూస్) మార్చి05 తొర్రూరు ప్రతినిధి. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2025 వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధుల కోత నిరసిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో నేడు తొర్రూర్ లోని గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న,సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి లు హాజరై మాట్లాడుతూ...మోడీ సర్కార్ పాలనలో వ్యవసాయరంగం రైతాంగం సమస్యల వలయంలో చిక్కుకున్నాయని అన్నారు. రైతాంగం మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే మోడీ సర్కార్ మాత్రం రైతులను మోసం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని రాతపూర్వక హామీని మోడీ తప్పారని వారు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కెఎమ్)ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి రైతాంగ పోరాటాలను చూసి భయపడుతున్న మోడీ సర్కార్ రైతు నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తుందని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మార్చి 06న జిల్లా కేంద్రంలో మార్చి 10 రాష్ట్ర కేంద్రంలో రైతాంగం వ్యవసాయ కార్మికులు కార్మికుల ఆధ్వర్యంలో జరుగు దేశవ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ మిర్చి రైతులకు మద్దతు ధర ఇవ్వటంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా వెంటనే పూర్తి చేసి భూభారతిని ప్రక్షాళన చేయాలని వారు కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను మానుకోకపోతే సమరసిల పోరాటాలతో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ సిపిఎం మండల కార్యదర్శి.ఎండీ యాకుబ్,ఎయుక్స్ డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు, సోమిరెడ్డి వెంకట్ రెడ్డి గద్దల వెంకటయ్య దొడ్డ కేశవులు సెగ్గం యాకయ్య ధరావత్ దేవా జితేందర్ రెడ్డి మై పాషా వెంకటేశ్వర్లు, పత్తోజు భద్రాచారి తదితరు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరి పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి: సీపీఎం నాయకులు

చిట్యాల మార్చ్ 05(సాక్ష్యం)

భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా డిమాండ్ చేశారు.చిట్యాల మున్సిపల్ పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను బుధవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో వారు పరిశీలించారు.ఈ సందర్భంగా చిట్యాల,శివనేనిగూడెం

గ్రామాలలో వరిపంటలతో పాటు పలువురు రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ, ఇరువై ఐదు వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.వ్యవసాయ అధికారులు పంటలు నమోదు చేసుకున్న విధంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి,పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఎండిన పంటలు కాపాడటానికి రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొని అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య,పాలమాకుల అర్జున్, బొడ్డు బాబురావు,ఎల్లేష్,బద్దుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన:సీఐ నాగరాజు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

చిట్యాల మార్చ్05(సాక్ష్యం)

చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు,మండల విద్యాధికారి సైదా నాయక్,ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు.పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు గౌరవ వందనం చేసి ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు.అనంతరం సీఐ నాగరాజు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా

పతాకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ,క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని,క్రీడలు ఆడటం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని,ప్రతి విద్యార్థి కచ్చితంగా క్రీడల్లో పాల్గొనాలని, సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్,జూలకంటి వేణుగోపాల్ రెడ్డి,పాఠశాల ఏఓ పోల గోవర్ధన్,వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్మిషన్ లేని వెంచర్లో పనులు షురూ.

- 16 ఎకరాల్లో వెంచర్ నిర్మాణం
- హై పవర్ విద్యుత్ వైర్ల కింద రోడ్డు ఏర్పాటు
- వెంచర్లో నుండి వెళ్తున్న గ్యాస్ పైప్ లైన్
- రైతు పొలంలో బండను ఆక్రమించి పగలగొట్టిన వైనం
- డిటిసిపి లేఅవుట్ పర్మిషన్ లేకుండా ఫ్లాట్ అమ్మిన యజమాని

కోదాడ మార్చ్ 5 (సాక్ష్యం)

సూర్యాపేట జిల్లా కోదాడ కోదాడ మండల పరిధిలోని గుడిబండ రోడ్డులో గల కాలువ పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లో పర్మిషన్ లేకుండా పనులు షురూ అవుతున్నాయి. 16 ఎకరాల్లో వెంచర్ నిర్మాణం చేపట్టడం జరిగింది. అయితే హై పవర్ విద్యుత్ వైర్ల కింద వెంచర్ రోడ్డు

ఏర్పాటు చేయడం, వెంచర్ నుండి గ్యాస్ పైప్ లైన్ వెళ్తుండడం, పక్కనే ఉన్న రైతు బండను ఆక్రమించి అక్రమంగా పగలగొట్టడం, డిటిసిపి లేఅవుట్ పర్మిషన్ లేకుండా ఫ్లాట్ అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరారు. కాగా ఎలాంటి పర్మిషన్ లేని వెంచర్ లో ఇప్పటికే రోడ్డు ఫేస్ లో ఉన్న ఫ్లాట్లు అమ్ముకోవడం పై స్థానికులు మండిపడ్డారు. దానికి సంబంధిత అధికారులు స్పందించక పోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి,

సదరం క్యాంపుల నిర్వహణకు కావలసిన మౌలిక సదుపాయాలు, అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి మార్చ్03సాక్ష్యం న్యూస్

బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల సంబంధిత అధికారులతో సర్ప్ సి.ఈ.ఒ. నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో సూచించిన ప్రకారంగా, జిల్లాలో సదరం క్యాంపుల నిర్వహణకు అవసరమైన కావలసిన పరికరాలు, మిషనరీ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి తెలిపారు. అట్టి పూర్తి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా ఆసుపత్రి కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల మార్చ్ 05(సాక్ష్యం):

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది విద్యార్థులు

ఉపాధ్యాయులుగా అధికారులుగా వివిధ హోదాలలో అనేక పాత్రలను పోషించి ఉపాధ్యాయులచే మనలను పొందారు ముఖ్యంగా ఆర్ జెడిగా శివకార్తి డిఈఓ వరుణ్ కుమార్ ఎంఈఓ గా దీక్షిత్ ప్రధానోపాధ్యాయులు భరద్వాజ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కని అభినయం కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి సుశీల, సుభాషిని,అరుణ,గోవర్ధన్, శ్రీనివాసులు,హరిప్రసాద్,ఆజిత నిర్మల,భార్గవి,అనురాధ,లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,శంకర్,దయాకర్, నాజీనిన్,ప్రవీణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ప్రాథమిక పాఠశాలలో..

చిట్యాల పట్టణం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు కలెక్టర్గా పాల సిరి చందన జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారిగా దుష్యంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిత విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ మేము పరిపాలన చేసుకోగలరని విద్యార్థులు ముందుకు వచ్చి ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహించడం పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పరిపాలన దినోత్సవం ఎంతో ఆసక్తి ఉత్సాహాన్ని

రేకెత్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సరిత,సుధాకర్ రెడ్డి,శారద,సతీష్ కుమార్,చైతన్య,వెంకటేశ్వర్లు, పుష్పలత,మహేశ్వరి,మాధవి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

నేరడ ప్రాథమిక పాఠశాలలో..

నేరడ ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా కర్నాటి నితీష్, డీఈవోగా ఐతరాజు ప్రసన్న,ఎంఈఓ హర్షిత, ప్రధానోపాధ్యాయులు అభినవ, వివిధ విద్యార్థుల ఉపాధ్యాయుల పాత్ర పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,ఉపాధ్యాయులు హేమలత,రంగా రామలింగయ్య, పోశం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరెగూడెం ప్రాథమిక పాఠశాలలో..

చిట్యాల మండలం ఆరెగూడెం ప్రాథమిక

పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా పలువురు పాత్రలు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రేవతి, ఉపాధ్యాయులు సత్యపాల్, సుధాకర్ రెడ్డి,అరుణ,రజిత, ఉజ్వల,వాలంటరీస్ మహేశ్వరి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఏఐ తో భయం వద్దు సద్వినియోగం చేసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు

విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.

స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్.

కోదాడ మార్చ్ 5 (సాక్ష్యం)

విద్యార్థులు నూతన సాంకేతిక

పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అమృత రామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్ అనే అంశంపై ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేష ప్రసాద్ అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సెమినార్ ను ఉద్దేశించి వాసిరెడ్డి అమర్ నాథ్ మాట్లాడుతూ ఏ రంగంలో చూసినా ఏఐ హవా నడుస్తుందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో భయం అవసరం లేదన్నారు. కాలంతోపాటు టెక్నాలజీలో అనేక మార్పులు వస్తున్నాయని రానున్న రోజుల్లో ఏఐ లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుందని సాంకేతికత పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి భవిష్యత్తులో ఎలాంటి డోకా ఉండదన్నారు.

సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలకాలని సూచించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టుకోవాలన్నారు. ఈ సెమినార్ లో కళాశాల డైరెక్టర్ నాగార్జున, ప్రిన్సిపల్ గాంధీ, కోమరగిరి రంగారావు, ట్రస్ట్ సభ్యులు కొండపల్లి శారద ప్రసాద్, కొండపల్లి శ్రీ వాత్సవ్, కొండపల్లి శ్రీకర్, న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరవచ్చు

మిర్యాలగూడ ఎం ఈ ఓ బాలు నాయక్

మిర్యాలగూడ డివిజన్ మార్చి 05 (సాక్ష్యం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారు గడ్డ నందు జనయేత్రి ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ సభ్యురాలు ఫేరోజా పుట్టినరోజు పురస్కరించుకొని మార్చి 21 వ తేదీనుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమం లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం అని విద్య ద్వారా మాత్రమే అన్ని రకాల కలలను సాకారం చేసుకోవచ్చుఅని ప్రతివిద్యార్థి కష్టపడిచదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంచి శిక్షణపూర్తిచేసిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉంటుందని వారి సలహాలు సూచనలతో పరీక్షలను విజయవంతంగా రాసి మంచి గ్రేడు సంపాదించి జీవితంలో ఉన్నతశిఖరాల వైపు పయనించాలన్నారు.ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ పడడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయపడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకావద్దుఅన్నారుపేదవిద్యార్థుల చదువుకు తనసహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన జనయేత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మిర్యాలగూడలోని అనుమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ నాయక్ మరియు కైరలీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్ జనయేత్రీ ఫౌండేషన్ సేవలను కొనియాడారు వారు పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు.అహ్మద్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు 5000 నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని విద్యార్థులు మంచి గ్రేడు సాధించాలని అభిలాషించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్ ,ఎల్లమ్మ, రజని, లక్ష్మి శ్రీనివాసు సైదిరెడ్డి వెంకటయ్య మరియు విద్యార్థులు జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి అమీర్ అలీ షాహిర్ రఫీ సీతారాం హనుమంతు రాజు తదితరులు పాల్గొన్నారు.

యువకులను అక్రమంగా తొలగించడాన్ని ఖండించిన సతీష్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి05,(సాక్ష్యం న్యూస్)

చర్ల మండలం మొగలపల్లి పంచాయతీ చింతకుంట ఇసుక ర్యాంపులో పనిచేస్తున్న 15 మంది యువకులను ఏ నోటీస్ లు లేకుండా తొలగించడం అక్రమమని,వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు బుధవారం

తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపులో పనిచేస్తున్న 15 మంది యువకులను రేషన్ కార్డులేవని అక్రమంగా ఎలాంటి కారణం లేకుండా నోటీస్ లు లేకుండా వారిని తొలగించడం అన్యాయమని అన్నారు. ఎన్నో నెలలుగా వీరు మొగళ్లపల్లి ర్యాంపులలో పనిచేస్తున్నారని, రెక్కాడితే డొక్కాడని కుటుంబం నుంచి ఆదివాసి గ్రామస్తులు పనిచేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగం 1/70, పిసా యాక్ట్ ను అమలులో ఉన్న వారి హక్కులను మరచిపోయి పొట్టకూటి కోసం పని చేస్తుంటే ఆదివాసి చట్టాలను కూడా అతిక్రమిస్తూ ఇసుక మాఫియా యాజమాన్యం పెత్తనం చలాయిస్తుందన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఎలాంటి నోటీసులు లేకుండా వారు చేసిన తప్పేందో తెలియకుండా వారిని విధుల్లోంచి తొలగించడం సరైనది కాదని తక్షణమే యువకులను ఇసుక ర్యాంపు పనిలోకి తీసుకోవాలని ,లేనిచో దశల వారి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం పవన్ వి నాగరాజు, మునేశ్వరరావు, సంటి వాదం సుధాకర్ , అశోక్ ,సత్యనారాయణ, నరేష్ ,పవన్, రాము, తదితరులు, పాల్గొన్నారు.

విద్యాశాఖ నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రెసిడెన్సీ స్కూలు పైన చర్యలు తీసుకోవాలి(ఏఐఎస్ఎఫ్)

నిజామాబాదు అర్బన్ మార్చ్ 05:సాక్ష్యం న్యూస్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఈఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి,రఘురాం మాట్లాడుతూ నిజాంబాద్ రూరల్ మండలంలోని భారతి గార్డెన్ దగ్గర (ప్రెసిడెన్సీ(ఆరావళీ) ఇంటర్నేషనల్ స్కూల్ పేరు తో కొత్త బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఆ విద్యా సంస్థకు విద్యాశాఖ నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా మరియు ఇంకా పాఠశాల భవనం పూర్తి కాకుండా అడ్మిషన్లు నిర్వహించడం అదేవిధంగా అడ్మిషన్ అయిన విద్యార్థుల దగ్గర నుండి ముందే 50% ఫీజు వసూలు చేయడం జరుగుతుంది. దాంతోపాటు నగరంలోని పెద్ద హోల్డింగ్ లు పెట్టి ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్నటువంటి ప్రెసిడెన్సీ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరడం జరిగింది. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే మాత్రం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం ముందట మరియు విద్యా సంస్థ ముందట బయటయించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.

ఒకరోజు కిందట జిల్లా విద్యాశాఖ అధికారి కూడా విద్యాశాఖ నుండి అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకోకూడదని విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులకు పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సుభోద్, కుశాల్,శివాజి పాల్గొన్నారు

అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెంప్రతినిధి, మార్చి 05,(సాక్ష్యం న్యూస్),

జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఆయన నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి

పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి, విస్తరించడా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. టీఎన్జీవో సంఘం తరఫున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య,జిల్లా కార్యవర్గం సభ్యులు, తదితరులు,పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను పరిశీలించిన పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 05,(సాక్ష్యం న్యూస్)

సీతారాం ప్రాజెక్టు కాలువ పనులను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా నకిరేపేట గ్రామంలో సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అంతటి పారిజాత నరసింహ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

చిట్యాల మార్చ్ 05(సాక్ష్యం):

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ పార్టీ

నాయకురాలు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వెలిమినేడు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము అంశాల శ్రవణ్,గోలి నరేష్ ఆధ్వర్యంలో వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాడ్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అరూరి నరసింహ,కాటం సత్తయ్య,దేశపోయిన మల్లేష్,గోలి మహేష్,చింతకింది వెంకటేష్, వడ్డేపల్లి శివప్రసాద్,ఎండి అమీర్, ఉమెంతల శివ,ఆరూరి శివకుమార్,గుండ్లపల్లి సైదులు, బైకాని స్వామి,ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే

-రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
-కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

కుత్బుల్లాపూర్, మార్చి 05:

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని

కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ములుగు ప్రతినిధి మార్చి 05 (సాక్ష్యం న్యూస్)

జిల్లాలోని రైతుల సమస్యలపై చర్చించుకోవడం కోసం ఏర్పాటు చేసిన రైతు సదస్సును

జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు బండారి నరసింహులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ మిర్చి కల్లాలను సందర్శిస్తూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎకరాకు 30 నుండి 50 వేల రూపాయలు కౌలుకు తీసుకొని మిర్చి వ్యవసాయం చేస్తే రకరకాల అంతుచిక్కరి వైరస్ లు వచ్చి ప్రభుత్వం ఏమో పురుగు మందులు, ఎరువుల ధరలు అదుపు చేయలేక కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ రైతులేమో ప్రైవేట్ వడ్డీలు తెచ్చి పంట పండిస్తే 10 నుండి 15 క్వింటాల దిగుబడి వస్తే తీరా మార్కెట్ కు వెళ్లి అమ్మితే పదివేల నుండి చివరికి 13 వేలు క్వింటాకు కనీస మద్దతు ధర రాకపోతే రైతులు ఏమైపోవాలని ప్రభుత్వాన్ని దుయ్య పట్టారు.

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసు ప్రకారం మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయమని ప్రతిపక్షాలు కోరినప్పటికీ పెడచెవిన పెట్టి పెట్టుబడుదారుల అనుకూల చట్టాలు చేస్తూ రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి క్వింటాకు రూపాయలు ధర 25 వేలు నిర్ణయించాలని, ఏటూరునాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలనే అనేక డిమాండ్లతో రేపు అనగా (నుగూరు) వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారు కావున పెద్ద సంఖ్యలో రైతులు హాజరై అనేక విషయాలు చర్చించుకొని సమస్యల సాధనకు కృషి చేద్దామని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. మిర్చి కళల సందర్శనలో పాల్గొన్న రైతు నాయకులు బండారి రమేష్. పల్నాటి పోషాలు. ఎలి శ్రీనివాస్. ఆకుల నరసింహయ్య. గుండపు లచ్చం. పల్నాటి మహేష్. ఆకునూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

మండల పరిషత్ పాత్ర కీలకమైనది: నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 05,(సాక్ష్యం న్యూస్) ,

అభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర కీలకమైనదని జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి బి. నాగలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మణుగూరు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు . అనంతరం కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం జిల్లా అభివృద్ధికి సంబంధించి అనేక అంశా లపై

సమీక్ష నిర్వహించి అమలు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం సిబ్బంది హాజరు పరిశీలించి, మండల పరిషత్ ద్వారా అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి అధికారులతో మాట్లాడుతూ మండల పరిషత్ పాత్ర ఎంతో కీలకం అన్నారు.సిబ్బంది అందరూ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.మణుగూరు మండలంలో ప్రభుత్వ పథకాల విజయవంతమైన అమలు కోసం అధికారులందరూ సమష్టిగా శ్రమించాలని ఆమె ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇండ్ల పునాదికి, భూమి పూజ

సొంతింటి కల నెరవేరడంతో రాష్ట్ర ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్న నిరుపేదలు..
మాట ఇచ్చి నిబట్టుకున్న మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి మార్చి 05(సాక్ష్యం న్యూస్) :

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన గ్రామ పంచాయతీ సెక్రటరీ మంజుల ఆధ్వర్యంలో ముళ్లకట్ట గ్రామ పంచాయతీ లోని రాంపూర్, ముళ్లకట్ట, గుర్రంపేట గ్రామస్తులకు 120 ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పునాదికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం బుదవారం నిర్వహించారు.

ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట గ్రామపంచాయతీలోని ముళ్లకట్ట రాంపూర్ గుర్రంపేట మూడు గ్రామాలకు కలుపుకొని 120 ఇండ్లు మంజూరైనవి. నేడు ఈ గ్రామంలోని ఈసం అనురాధ, అర్రెం సుశీల పునాది భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అదేవిధంగా నిరుపేదలు గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాలేదని ముల్లకట్ట గ్రామపంచాయతీకి ఏకంగా 120 ఇండ్లు మంజూరు చేయడంతో మంత్రి సీతక్క ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, మంత్రి సీతక్క కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. సొంతింటి కల నెరవేరిందని చాలా సంతోషంగా ఉందని

అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు లక్కీ,మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్దన్, మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్,గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఈసం ఇంద్ర, ఈసం సారయ్య, మడప ప్రవీణ్, బొగ్గం నాగేందర్,బట్టు సూరిబాబు, ఈసం రాజు, సోనప సూరిబాబు, బొగ్గం ముత్తయ్య, వావిలాల చిరంజీవి, వావిలాల సత్యం, మంతెన వెంకటేష్, తొలేం అర్జున్, గడిగ శ్రీకాంత్, ఈసం శ్రీధర్, బొగ్గం నవీన్, మడప మంగమ్మ,మడే లక్ష్మీనారాయణ,చింత నర్సింగరావు, రాంబాబు, రమేష్, సత్తమ్మ, సమ్మక్క, ప్రమీల, నర్సయ్య, నర్సక్క, కాంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువెత్తు రూపం ఆయన..

పోదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలి: పరిమి శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 05,(సాక్ష్యం న్యూస్) ,

నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం భద్రాచలం మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అని, ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు అన్నారు . బుధవారం ఆయన అమెరికా నుంచి చరవానిలో మాట్లాడి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వీరయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులని 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్క మాటతో తన సొంత నియోజకవర్గమైన ములుగు

వదిలిపెట్టి భద్రాచలం వచ్చి పోటీచేసి పది రోజులలో ఎమ్మెల్యేగా గెలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సారథిగా కొనసాగి అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన గట్టిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ వాదాన్ని కాపాడడమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ వారి తరఫున బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని కాపాడిన గొప్ప గుణం ఆయనది అన్నారు. అటువంటి వ్యక్తి నమ్ముకున్నవారు మోసం చేయడం వల్ల కొన్ని అనివార్య కారణాలవల్ల భద్రాచలంలో ఓడిపోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాల ఎమ్మెల్సీలు వచ్చాయి కావున నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీనియర్ నాయకులు నీతి నిజాయితీపరుడు పోదెం వీరయ్యనీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని తెలిపారు.

మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ఏటునాగారం సి.ఐ. అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్.

ములుగు ప్రతినిధి మార్చి 05సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామ చంద్ర మిషన్ సహకారంతో ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో మార్చి 8,9,10.తేదీలలో సాయంత్రం 6.30 నిముషాలనుండి 7.30నిముషాలవరకు ధ్యానం తో పాటు యోగ ఉచిత శిక్షణ శిబిరం సందర్భంగా కరపత్రమును ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తో పాటు ఎస్ఐ తాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మన శరీరాన్ని గాని మనసుకు గాని యోగ మరియు ధ్యానము అత్యవసరమని తెలియపరచడం జరిగింది. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ తనకి ఈ సంస్థ పై పూర్తి గా అవగాహన ఉంది అని మరియు తను ఒక నెల రోజులు కన్హ శాంతి వనంలో ఆనందంగా గడిపారని తెలియపరిచారు.. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ సాయిబాబా దేవాలయంలో ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా ప్రాణాయామం ముద్రలు ఒత్తిడిని తగ్గించుకునే విధానాలు విధానాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఈ మూడు రోజులు పాటు పాల్గొని ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పర్వతాల కుమార్ స్వామి, కార్యదర్శి బస్సు సతీష్ కుమార్, కోశాధికారి వెంకట్రావు, ములుగు జిల్లా కోఆర్డినేటర్ ఓ. శ్రీనివాస్, అబ్బోజు రాజేంద్ర చారి, సి సుహాసిని, పి నరేష్, గంగాధర చారి పాల్గొన్నారు.

ప్రజలు కూటమి వెంటే ఉన్నారని తేలింది

ల్యాండ్ గ్రాబింగ్ చట్టం వస్తే పిడి కేసులు పెడతాం
గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించుకున్నారు
గుజరాత్‌లో చట్టం వచ్చాకే ఆక్రమణలు ఆగాయి
ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు

న్యూఢిల్లీ,మార్చి5(సాక్ష్యం):
ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అమల్లోకి వస్తే భూ ఆక్రమణలు తగ్గి, నేరస్థులకు అరదండాలు పడతాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం.. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22ఇలో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించాం. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు వచ్చాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. ప్రైవేటు భూములను బలవంతంగా 22ఈలో చేర్చారు. అటవీ భూములను కూడా ఆక్రమించారు. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ పెద్ద సమస్యగా ఉంది. వీటి నిర్మూలను వ్యవస్థలు ఏర్పాటు చేశాం. గంజాయి కట్టడి చేస్తే ఉపాధితో పాటు ప్రోత్సాహకాలు ఇస్తాం. గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. ఏపీలో గంజాయి అనే మాట వినిపించకుండా చేసి, యువతను సన్మార్గంలో నడిపించేలా చర్యలు తీసుకుంటాం. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెట్టనున్నట్లు వెల్లడించారు. . గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తాం. గత వైసీపీ హయాంలో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక నేరాలు జరిగాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు సహా బకాయిలు మిగిల్చారని అన్నారు.
ఏపీలో 12.94 శాతం వృద్ధి రేటు సామర్థ్యం కాగా.. ఈ ఏడాది 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై చర్చించాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా.. నదుల అనుసంధానం జరగాలి. నదుల అనుసంధానంతో రాయలసీమకు ప్రయోజనం చేకూరనుంది. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని... పోలవరం ప్రాజెక్టుకు వాడుకోవాలని ఆలోచన చేస్తున్నాం. సంపద సృష్టించలేని వారికి పంపిణీ చేసే హక్కు లేదు. 57 శాతం ఓటుబ్యాంకు, 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రామ్మోహన్ నాయుడు, సిఎం రమేశ్ తదితరులు పాల్గొన్నరు.

వివేకా హత్యకేసు సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతి

కడప,మార్చి5(సాక్ష్యం): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతి చెందారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. 85 ఏళ్ల రంగన్న వయసు రీత్యా పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇవాళ మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురవడంతో పోలీసులు రంగన్నను ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. 2019 మార్చి 15న పులివెందులలో వివేకానందరెడ్డి హత్యకు గురైన విషయం విదితమే. అప్పట్లో వివేకా ఇంటి వద్ద వాచ్‌మెన్‌గా పని చేసిన రంగన్న సీబీఐకి వాంగ్మూలం ఇస్తూ పలు కీలక అంశాలు బయటపెట్టారు. హత్య కేసులో కీలక సాక్షిగా నమోదు చేసిన సీబీఐ ఛార్జిషీట్‌లో సైతం పలు అంశాలు పేర్కొంది. కేసు విచారణ సమయంలో కీలకంగా ఉపయోగపడే రంగన్న మృతి చెందడం తీవ్ర చర్చనీయాంశమైంది.

అహంకారానికి నిలువెత్తు రూపం జగన్

విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నం
అసెంబ్లీకి రాకుండా అబద్ధాలు చెబితే ఎలా
అధికారం ఉన్నా..లేకున్నా జగన్ ఎప్పుడూ ప్రజలకు దూరమే
జగన్ విమర్శలపై కౌంటర్ ఇచ్చిన మంత్రి లోకేశ్

అమరావతి,మార్చి5(సాక్ష్యం): అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే నిజాలంటే మేమూ చెబుతామని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు.'వైకాపాకు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర్ణయించారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావట్లేదు? ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి సీఎంను కించపరిచేలా మాట్లాడుతారా? ప్రతిపక్ష హోదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించట్లేదు. పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత? సీఎం, డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు. ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెడుతున్నాం' అని లోకేశ్ వివరించారు.'జగన్‌కు చట్టాలు ఉల్లంఘించటం అలవాటు కాబట్టి.. మేము కూడా చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా జగన్ వితండ వాదం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి .. మళ్లీ బెంగళూరురు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. జగన్ 40లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు, ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి. 40లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంటుందని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది. మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరా అని ఆక్షేపించారు.

ఆడుదాం ఆంధ్రా అవకతవకలపై కమిటీ: మంత్రి

అమరావతి,మార్చి5(సాక్ష్యం): ఆడుదాం ఆంధ్రా'లో జరిగిన అవకతవకల పట్ల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని శాసన మండలిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించడానికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని అన్నారు. 'ఆడుదాం ఆంధ్రా' పేరిట తప్పుచేసిన అధికారులు ప్రజా ప్రతినిధుల పాత్రల గురించిన రిపోర్ట్ సభకు అందజేస్తామని అన్నారు. 'ఆడుదాం ఆంధ్రా' కోసం గత వైసీపీ ప్రభుత్వం మొత్తం రూ.119 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.

బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

లెక్కలు తప్పు...అన్నింటా సున్నాలే
బడ్జెట్ గారడీ అని తేలిపోయింది.
సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ
నిరుద్యోగ భృతి పేరుతో మోసం
4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా
మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి
గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు
అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు కనుకే మీడియా ముందుకు వచ్చా
బడ్జెట్‌పై నిలదీసిన వైకాపా అధినేత జగన్

అమరావతి,మార్చి5(సాక్ష్యం):
కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకోర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయించింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ.. ఎగనామం పెడుతున్నారు. చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు.. ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే.. రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా.. మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్.. సెవెన్ కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం.. దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే.. రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా మీ బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది.పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని

రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఇలా.. బహిరంగంగా మాట్లాడతారా?. ఇలాంటి వ్యక్తి సీఎంగా అర్హుడేనా?.. . ఇలాంటిక్తిని సీఎం స్థానంలో కొనసాగించడం ధర్మమేనా?. అని జగన్ ప్రశ్నించారు. మా హయాంలో సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచాం. మా హయాంలో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. విద్యారంగంలో కీలక సంస్కరణలు తెచ్చాం. నాడు-నేడు కింద స్కూళ్ల రూపురేఖలు మార్చేశాం. చంద్రబాబు హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది. మా హయాంలో 66 లక్షల మందికి పెన్షన్‌లు అందించాం. బాబు పాలనలో 62 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నారు. కొత్తగా ఎవరిని చేర్చకపోగా.. ఉన్నవాళ్లలో 4 లక్షల మంది లబ్దిదారులను తొలగించారు.బడ్జెట్ కేటాయింపుల్లోనూ పెన్షన్ నిధులు తగ్గించేశారు. రూ.15 వేలు ఇస్తామని వాహనమిత్రకు ఎగనామం పెట్టారు. ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ క్యాలెండర్ అమలు చేశాం. మా హయాంలో అక్కాచె÷-లలెళ్లకు భరోసా ఉండేది. తమ కాళ్లపై నిలబడేలా అడుగులు ముందుకు వేశాం. ఇప్పుడు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి పథకాలు లేవు. విద్యాదీవెన పథకానికి నిధులు ఇవ్వలేదు. ఫీజులు కట్టలేక పిల్లలు చదువులు వదిలేసే పరిస్థితికి వచ్చారు. ఈ పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేయనుంది. మార్చి 12న విద్యార్థులు, తల్లిదండ్రుల సమన్వయంతో వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు ఉంటుంది కూటమి ప్రభుత్వంలో.. వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య ఇలా అన్ని రంగాలను నాశనం చేశారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారు. మేం తెచ్చిన విప్లవాత్మక మార్పులను.. నిర్వీర్యం చేశారు. మిర్చి రైతులను దారుణంగా మోసం చేశారు. సమస్య పరిష్కరించామని అసెంబ్లీలో అబద్ధాలు చెబున్నారను. కేజీ మిర్చి కూడా కొనలేదు. ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. కోవిడ్‌లాంటి మహమ్మారి టైంలోనూ మెరుగైన జీతాలు.. అదీ సకాలంలో మేం చెల్లించాం. ఇవాళ జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్లను ఎగ్గొట్టారు. ఐఆర్, పీఆర్‌సీ, పెండింగ్‌బకాయిలు ఇవన్నీ ఇవ్వబోమని చంద్రబాబు ప్రభుత్వం చెబుతోంది.
అయ్యా.. పయ్యావులగారూ.. కరోనా టైంలోనూ సాకులు చెప్పకుండా మేం అన్నీ సక్రమంగా నడిపించాం. ఇప్పుడు మీరు ఎగ్గొటడానికి సాకులు వెతుకుతున్నారు. 2014-19కి రూ.4 లక్షల కోట్ల అప్పులు ఉంటే.. 2024 నాటికిరూ.6 లక్షల కోట్ల అప్పు ఉంది. కాగ్ లెక్కలు కూడా ఇదే స్పష్టం చేశాయి. కానీ, రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని ప్రచారం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ అబద్దాలు చెప్పించారు. సాధారణంగా.. బడ్జెట్ గ్లాన్స్‌లో పదేళ్ల కిందట అప్పుల లెక్కలు ఉంటాయి. కానీ, లెక్కలు చూపిస్తే ఎక్కడ దొరికిపోతామోనని మొన్నటి బడ్జెట్ లో అది చూపించలేదు. చంద్రబాబు, ఆయన మనుషుల జేబుల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. ఆర్థికవేత్తల అంచనాకి కూడా అందకుండా చంద్రబాబు ప్రజలపై బాదుడు బాదబోతున్నారు. అయ్యా స్వామీ.. ఏంది ఈ మోసాలు?.. బడ్జెట్ అంతా అంకెల గారడీ.. దీనిని పట్టుకుని బాహుబలి బడ్జెట్ అనడం వాళ్లకు మాత్రమే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొంత ఆదాయం ఏకంగా 9.5 శాతం పెరిగిందని చంద్రబాబు చెబుతున్నారు. ఎ కానీ, కాగ్ నివేదిక చూస్తే.. ఎస్‌ఓఆర్ తగ్గింది. చంద్రబాబు వచ్చాక ఆదాయం తగ్గింది. రాష్ట్ర సొంత ఆదాయం ఎస్‌ఓఆర్ పెరగలేదు. అది పెరగకపోగా, చాలా తగ్గింది. మూల ధన వ్యయం కూడా దారుణంగా తగ్గింది. ఇలాంటి పరిస్థితులున్నా, చంద్రబాబు ఏమంటున్నాడు. జీఎస్‌డీపీ 12.94 శాతం నమోదు అవుతుందని చెబుతున్నాడు. ఎలా సాధ్యం?. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ రూ.3,22,359 కోట్లు ఎలా సాధ్యం? ఇది అంకెల గారడీ కాదా?. పైగా దీన్ని బాహుభళీ బడ్జెట్ అనడం మీకే చెల్లిందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రజల్లో తమకు సానుకూలత ఉందన్న కూటమి ప్రభుత్వ వాదనపై జగన్ స్పందించారు. ప్రపంచ చరిత్రలో ఎమ్మెల్సీ ఫలితాల్లో రిగ్గింగ్ చేసేవాళ్లను ఎక్కడా చూడలేదు. ఫస్ట్ టైం ఇక్కడే చూశా. అయినా ఉత్తరాంధ్ర స్థానంలో టీచర్లు కూటమికి బాగా బుద్ధి చెప్పారు. అక్కడ రిగ్గింగ్ కుదరదు కాబట్టి ఓడిపోయారుఅసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయి..
ఒకటి అధికారం.. మరొకటి ప్రతిపక్షం . ప్రధాన ప్రతిపక్ష హోదా మాకు కాకుంటే ఇంకెవరికి ఇస్తారు . రెండు వైపులా మీరే కొడతామంటే.. ఇదేమైనా డబుల్ యాక్షన్ సినిమానా?గతంలో టీడీపీ నుంచి ఐదుగురు మా వైపు వచ్చారు. మరో పది మందిని లాగుదామంటే నేనే వద్దన్నా.. ఏం మాట్లాడతావో మాట్లాడు.. నేను వింటా అని చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా ఇచ్చా. ఇదే ఆయనకు నాకు తేడామైక్ ఇస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. అది ఇవట్లేదు కాబట్టే ఇలా మీడియా ముందుకు రావాల్సి వస్తోందని అన్నారు. టీడీపీ తర్వాత జనసేన అతిపెద్ద పార్టీ అని.. కాబట్టి తాము ఉండగా ఈ ఐదేళ్లు వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారని మీడియా ప్రతినిధులు జగన్ వద్ద ప్రస్తావించారు.
పవన్ కల్యాణ్ అనే వ్యక్తి కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ. జీవిత కాలంలో ఒక్కసారి ఆయన ఎమ్మెల్యే అయ్యారు అని జగన్ సెటైర్ వేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం వర్షన్ వినిపించే అవకాశం లేకపోవటంతో.. తమ వైపు నుంచి ప్రజలకు వివరించటం కోసమే ఈ సమావేశం అని తెలిపారు.

స్పీకర్‌ను కించపరిచేలా చేయవద్దు

ప్రతిపక్ష హోదా ఇస్తే వచ్చేది కాదు
గతంలో సభలో జగన్ ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకోవాలి
మంత్రులు లోకేశ్, నాదెండ్ల మనోహర్‌ల వ్యాఖ్యలు

అమరావతి,మార్చి5(సాక్ష్యం):
వైకాపా అధ్యక్షుడు జగన్ ప్రతిపక్ష బాధ్యతను నిర్వహించకుండా ఆ హోదా కోరుకోవడం శోచనీయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సభలో గవర్నర్‌ను అవమానించడం అత్యంత దారుణమని మండిపడ్డారు. బుధవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల్లో



శాసనసభలన్నీ పార్లమెంట్ సంప్రదాయాలనే అనుసరిస్తాయన్నారు. సెక్షన్ 121 సి ప్రకారం ఏదైనా సభలో సభ్యుల సంఖ్యలో పదో వంతు ప్రతిపక్షానికి ఉండాలని లోక్‌సభలో రూలింగ్ ఉందని లోకేశ్ గుర్తుచేశారు. తెదేపాకు ఉన్న 23 మంది శాసనసభ్యుల్లో ఐదుగురిని లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా ఉండదంటూ గతంలో సీఎంగా జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేశ్ ప్రస్తావించారు. ఇప్పుడు స్పీకర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సభ గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజాతీర్పును గౌరవించి వారి కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలదేనని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రత జగన్‌కు కల్పిస్తున్నామన్నారు. తగిన సభ్యులు లేకుండా ప్రతిపక్ష హోదా కోరుకుంటూ దుష్ప్రచారం చేసే సంప్రదాయం కొనసాగకూడదన్నారు. ప్రభుత్వం ఎక్కడా వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి కంటే ఎక్కువగా జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామన్నారు. స్పీకర్‌పై తప్పుడు రాతలు బాధాకరమన్నారు. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని, ప్రజాప్రతినిధులుగా ప్రజలు తరపున పోరాడాల్సి ఉందన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ఇది కరెక్టు కాదని, చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రి చెప్పుకొచ్చారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. 'చట్టసభలు చూస్తూ పెరిగా. చిన్నవయసులో చట్టసభలను చూశాను. అప్పట్లో వ్యక్తిగత దూషణలు ఉండేవి కావు, ప్రజలకు ఏమి కావాలో దానిపైనే చర్చలు జరిగేవి. చట్టసభల్లో ఇది నాకు రెండో అవకాశం. తొలిసారి శాసనసభకు వచ్చా. ఇటీవల ప్రతిపక్ష సభ్యులు బాధ్యత లేకుండా గవర్నర్ స్పీచ్‌ను డిస్టర్బ్ చేసి వెళ్లారు. గతంలో మేం నిరసన తెలియజేసినపుడు బెంచిల వద్దే ఉండి ధర్నా చేశాం. పోడియం వద్దకు రాలేదు, మేం ఎప్పుడూ లక్ష్మణరేఖ దాటలేదు. నేను అసెంబ్లీలో కొత్త మెంబర్. పార్లమెంటులోని 121సి నిబంధన ప్రకారం ప్రతిపక్ష హోదాకు టోటల్ నెం.లో 1/10 ఉండాలని స్పష్టంగా ఉంది. అసెంబ్లీ కండీషన్స్ ఫర్ రికగ్నిషన్లో కూడా ఈ విషయం పొందుపర్చబడి ఉంది' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్పీకర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం హౌస్ పరువు తగ్గిస్తుంది. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలు తరపున పోరాడాల్సి ఉంది. జగన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి కంటే ఎక్కువగా జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ప్రభుత్వం ఎక్కడా వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదు. చట్టాన్ని ఉల్లంఘించడం, దానిని హౌస్ పైన రుద్దడం బాధాకరం. ఎవరు అధికారంలో ఉన్నా ఇది కరెక్టు కాదు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదాపై వైకాపా నేతలు కావాలనే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. జగన్ తనకు లేని అధికారాన్ని కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గౌరవం ఇవ్వకుండా ఛీ కొట్టినప్పుడు హోదా ఇవ్వాలని ఎలా కోరుకుంటారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రచార మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారంపై సభా హక్కుల సంఘానికి నివేదించాలని జనసేన తరపున కోరుతున్నట్లు తెలిపారు. జగన్ అనాలోచిత వ్యాఖ్యలు, మూర్ఖమైన నిర్ణయాలను ఇతరులకు ఆపాదించటం సరికాదని హితవు పలికారు.

సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం..

మహిళా భద్రత, సాధికారతను ప్రతిబింబించేలా స్టాళ్ల ఏర్పాటు
డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వేడుకల నిర్వహణ
జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మార్చి5(సాక్ష్యం):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. వివిధ పథకాలు, కార్యక్రమాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో వేడుకల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశర చేసేందుకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడుకల నిర్వహణకు సూచనలు చేశారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ, మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం మొదలు, రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి కార్యక్రమం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృతం చేసి.. వాటిని సద్వినియోగం చేసుకునేలా ముందుకు నడిపించేందుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా తదితర విభాగాలు ఇందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు లింకేజీ మద్దతు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మిల్లెట్స్ విలువ జోడింపు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేయూతనిచ్చే పథకాలు, కార్యక్రమాలు, పోషణ భద్రత, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ వంటి పథకాలు, లఖ్‌పతిదీదీ, డ్రోన్ దీదీ తదితరాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివాటిపైనా దృష్టిసారించాలని.. ప్రత్యేక అవగాహన ర్యాలీల నిర్వహణకూ ఏర్పాటు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఏసీపీ కె.లతాకుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

సచిన్ యువరాజ్ సరసన నిలిచిన కోహ్లీ

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లలో రికార్డు

ఆడిన ప్రతి మ్యాచ్ లో ఏదో ఒక రికార్డు నెలకొలపుతున్న కింగ్ కోహ్లీ ఆసీస్ తో చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్స్ లో గెలుపు ద్వారా సచిన్ యువరాజ్ ల సరసన చేరాడు. ఇంతవరకు ఐసీసీ టోర్నమెంట్లలో నాకౌట్ గేమ్స్ లో ఇండియా కేవలం నాలుగు సార్లు మాత్రమే గెలిచింది. వీటిలో సచిన్ ఒకసారి, యువరాజ్ సింగ్ 3 సార్లు మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. ఇప్పుడీ ఐదో గెలుపుతో కోహ్లీ కూడా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకొని వారి పక్కన చేరాడు 1998లో టెస్ట్ మ్యాచ్ అన్ని జట్ల మధ్య తొలిసారి నాకౌట్ సిరీస్ జరిపింది ఐసీసీ. దానిలో భాగంగా ఆస్ట్రేలియా తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా 50 ఓవర్ల లో 307 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 263 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 141 (128 బంతుల్లో) పరుగులు సాధించడమే కాకుండా 4 వికెట్లు తీయడం ద్వారా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. 2000 లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా 265 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 245 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. ఈ మ్యాచ్ లో 84 పరుగులు (80 బంతుల్లో) చేసిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు 2007 లో జరిగిన తొలి %u%20 వరల్డ్ కప్ సెమీ ఫైనక్ లో ఇండియా 20 ఓవర్ల లో 188 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా 173 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయ్యింది. ఈ మ్యాచ్ లో 30 బంతుల్లోనే 70 పరుగులు చేసిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.సచిన్ టెండూల్కర్ వరల్డ్ కప్ కలను తీర్చిన 2001%ఔజ% ట్రోఫీ లో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా ఆస్ట్రేలియా తలపడ్డాయి. ఆస్ట్రేలియా చేసిన 260 (50 ఓవర్ల లో) పరుగులను ఇండియా 47.4 ఓవర్ల లోనే ఛేదించింది. ఈ మ్యాచ్ లో రెండు వికెట్లు తీయడం తో పాటు 57 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచిన యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు తాజా గా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్ లో ఆస్ట్రేలియా ఇచ్చిన 264 పరుగుల టార్గెట్ ను ఇండియా 48.1 ఓవర్ల లోనే ఛేదించింది. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ 84 (98 బంతుల్లో) రన్స్ చేసి ఇండియా విజయం లో కీలక పాత్ర పోషించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుని సచిన్, యువరాజ్ సింగ్ ల సరసన నిలిచాడు.

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ టాప్ 5లోకి విరాట్

నాలుగో ర్యాంక్‌కు చేరుకున్న కోహ్లి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సత్తా చాటాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్న విరాట్ ఒక స్థానం మెరుగుపర్చుకొని, నాలుగో ర్యాంక్‌కు చేరుకున్నాడు. విరాట్ ప్రస్తుతం 747 రేటింగ్స్‌తో నాలుగో స్థానంలో ఉండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ప్లేస్‌లు పడిపోయి ఐదో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అగ్ర స్థానం పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని ఎనిమిదో ప్లేస్ దక్కించుకున్నాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ ఏకంగా 13 స్థానాలు ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం ఇబ్రహీం 676 రేటింగ్స్‌తో 10వ స్థానంలో కొనసాగుతున్నాడు.

వన్డేలకు గుడ్ బై చెప్పిన స్టీవ్ స్మిత్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేలకు గుడ్ బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటన చేశాడు. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అని స్మిత్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ టోర్నీలో జట్టును సెమీస్‌కు చేర్చాడు. సెమీ ఫైనల్‌లో భారత్‌పై ఓటమి తర్వాత స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కాగా, వన్డేలకు గుడ్ బై చెప్పిన స్మిత్, టీ20, టెస్టుల్లో కొనసాగనున్నాడు. 'జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణాన్ని ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్‌ల్లో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు ఈ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం వచ్చినట్లవుతుంది. ఇప్పటికీ టెస్టు క్రికెటే నాకు తొలి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లు ఉన్నాయి. టెస్టుల్లో మరికొంత కాలం ఆడగలనని భావిస్తున్నా' అని స్మిత్ వెల్లడించాడు.కాగా, 2010లో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్మిత్ 15ఏళ్లు ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్‌లో 170 వన్డే మ్యాచ్‌లు ఆడిన స్మిత్ 43 సగటుతో 5800 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2015, 2023 వన్డే వరల్డ్‌కప్ విన్నింగ్ టీమ్‌లో స్మిత్ సభ్యుడు.

శ్రేయస్ అయ్యర్ సూపర్ రనౌట్

అన్ని విభాగాల్లో ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు దూసుకెళ్లింది. వరుసగా నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిచి ఓటమెరుగని జట్టుగా టైటిల్ ఫైట్‌కు సిద్ధమైంది. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగిన సెమీఫైనల్లో టీమిండియా సమష్టిగా రాణించి 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఆసీస్ చేతిలో ఎదురైన పరాజయానికి టీమిండియా ప్రతీకారం

తీర్చుకుంది. మరోసారి విరాట్ కోహ్లీ(98 బంతుల్లో 5 ఫోర్లతో 84) అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే విరాట్ కోహ్లీ కంటే.. శ్రేయస్ అయ్యర్ అసాధారణ ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడని నెటిజన్లు, క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయంలో విరాట్ కోహ్లీ పాత్ర ఎంత ఉందో..? అయ్యర్‌ది కూడా అంతే ఉందని కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. శ్రేయస్ అయ్యర్ సూపర్ రనౌట్‌తో ఆసీస్ 15-20 పరుగులు తక్కువగా చేసింది. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని దూకుడుగా ఆడుతున్న అలెక్స్ క్యారీ(57 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 61)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ త్రోతో రనౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. అతని త్రో ధాటికి బంతి నేరుగా వికెట్లను తాకింది. క్యారీ రనౌటవ్వకుండా ఉంటే.. భారీ షాట్లు ఆడేవాడు. అప్పుడు ఆసీస్ 280 ప్లస్ రన్స్ టార్గెట్ నమోదు చేసేది. ఆ లక్ష్యాన్ని చేధించడం టీమిండియాకు కష్టంగా మారేది. ఈ క్రమంలోనే బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ చెలరేగినా.. ఆఖర్లో హార్దిక్ పాండ్యా మెరుపులు మెరిపించినా.. అయ్యర్ రనౌట్ చేయకుంటే టీమిండియా గెలిచేది కాదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కోహ్లీతో కలిసి శ్రేయస్ అయ్యర్ కీలక భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడాని గుర్తు చేస్తున్నారు. అద్భుత ఫీల్డింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రేయస్ అయ్యర్‌కే బెస్ట్ ఫీల్డింగ్ అవార్డ్ దక్కింది. రవి శాస్త్రి చేతుల మీదుగా అయ్యర్ ఈ రికార్డ్‌ను స్వీకరించాడు.

చరిత్ర సృష్టించిన కేన్ విలియమ్సన్

19 వేల పరుగులు పూర్తి చేసుకున్న కేన్ పలు రికార్డులు నమోదు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. ఈ పోరులో శతకం బాదడంతో పాటు న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న న్యూజిలాండ్ తొలి బ్యాటర్ గా ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ లో 27 పరుగుల వ్యక్తిగత స్కోర్ దగ్గర ఈ ఫీట్ నమోదు చేశాడు. విలియమ్సన్ ఈ 19 వేల పరుగుల ఫీట్ ను అంతర్జాతీయ క్రికెట్ లో 440 ఇన్నింగ్స్ లో నమోదు చేశాడు. తక్కువ ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ నమోదు చేసిన నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 399 ఇన్నింగ్స్ లో ఈ 19 వేల పరుగుల ఫీట్ ను నమోదు చేయగా.. సచిన్ తెండుల్కర్ (432), బ్రియాన్ లారా (433), జో రూట్ (444), రికీ పాంటింగ్ (444) ఇన్నింగ్స్ లో సాధించారు. అలానే తాజా సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాళ్ల జాబితాలోనూ స్థానం సంపాదించాడు కేన్ మామ. విరాట్ కోహ్లీ (82), జో రూట్ (53), రోహిత్ శర్మ (49), కేన్ విలియమ్సన్ (48), స్టీవ్ స్మిత్ (48) సెంచరీలు చేశారు. ఈ 19 వేల పరుగుల రికార్డ్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు (442) చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ గానూ నిలిచాడు విలియమ్సన్. ఈ క్రమంలో స్టీఫెన్ ఫ్లెమింగ్ (441 పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు.

ఇండియన్ టాప్ కెప్టెన్ గా రోహిత్ రికార్డు..

చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరికతో అరుదైన ఘనత

భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డులకెక్కాడు. టీమిండియాను నాలుగు రకాల ఐసీసీ టోర్నీ ఫైనల్ కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా ఘనత వహించాడు. 2022 ఫిబ్రవరిలో సారథిగా పగ్గాలు చేపట్టిన రోహిత్.. ఈ మూడేళ్లలో అనితర సాధ్యమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ కు భారత్ ను చేర్చి, తొలి ఐసీసీ టోర్నీ ఫైనల్ ఘనతను సాధించాడు. అదే ఏడాది సొంతగడ్డపై జరిగిన 2023 వన్డే ప్రపంచకప్ లో అజేయంగా నిలిపి, ఫైనల్ కు చేర్చాడు. ఇక తర్వాత ఏడాది వెస్టిండీస్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లోనూ ఫైనల్లో స్థానం సంపాదించేలా పావులు కదిపాడు. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్లతో ఓడించి, తన కెప్టెన్సీలో నాలుగో ఐసీసీ టైటిల్ పోరుకు భారత్ అర్హత సాధించేలా చేశాడు. అయితే ఇందులో టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో 209 పరుగులతో, వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆరు వికెట్లతో ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. అయితే టీ20 ప్రపంచప్ ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి 2007 తర్వాత టీమిండియా రెండోసారి టైటిల్ లిఫ్ట్ చేసేలా తన నాయకత్వ ప్రతిభ చాటాడు. గతంలో మూడు ఐసీసీ టోర్నీ ఫైనల్స్ కు చేర్చిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లలో భారత్ ను ఫైనల్ కు చేర్చాడు. అయితే అన్ని టోర్నీలలో భారత్ విజేతగా నిలిచింది. గతేడాదే ఈ ఫైనల్ చేరిక ఘనతను రోహిత్ సమం చేయగా, తాజాగా ఆ రికార్డును బద్దలు కొట్టి టీమిండియా తరపున మేటీ కెప్టెన్ గా ఎదిగాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను దుబాయ్ వేదికగా భారత్ ఆడుతుంది. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీస్ లాహోర్ లో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో టీమిండియాతో తలపడుతుంది. మంగళవారం జరిగిన సెమీస్ మ్యాచ్ లో భారత్ కొన్ని ఘనతలు సాధించింది. తనకు కొరకరాని కొయ్యలా మారిన ఆసీస్ ను దాదాపు 14 ఏళ్ల తర్వాత నాకౌట్ లో మట్టి కరిపించింది. సొంతగడ్డపై 2011లో జరిగిన వన్డే ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆసీస్ ను ఓడించింది. అప్పుడు 261 పరుగుల టార్గెట్ ను ఛేదించి, కంగారూలను ఇంటిముఖం పట్టించింది. ఆ మ్యాచ్ లో పూర్తి చేసిన 261 పరుగుల టార్గెటే ఆసీస్ పై భారత్ కు అత్యధిక ఛేదన కావడం విశేషం. తాజాగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో 265 పరగుల టార్గెట్ ను ఛేదించి, నాకౌట్ లో ఆసీస్ పై తన రికార్డును మెరుగు పర్చుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరగులకు ఆలౌటవగా.. మరో 11 బంతులు మిగిలి ఉండగానే 267-6 తో భారత్ విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (84) కీలక ఇన్నింగ్స్ తో ఛేజింగ్ లో తన ప్రతిభను వ ం రో సా రి చాటాడు.

కేఎల్ రాహుల్‌పై అంబటి రాయుడు ప్రశంసల జల్లు

అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని ప్రశంసా

టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని కొనియాడాడు. ఒత్తిడిని అధిగమిస్తూ అతను ఆడిన తీరు అమోఘమని రాయుడు ప్రశంసించాడు. ఆస్ట్రేలియాతోనే జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్ పరిహారమని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన సెమీఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్ చేరిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్(34 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీతో కలిసి తీవ్ర ఒత్తిడిలో రాహుల్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆఖరి వరకు క్రీజులో నిల్చొని భారీ సిక్సర్‌తో భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. అయితే ఇదే ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో కేఎల్ రాహుల్(107 బంతుల్లో 66) జిడ్డు బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమయ్యాడు. దాంతో అప్పట్లో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పటికీ కేఎల్ రాహుల్ క్రీజులో ఉంటే అభిమానులు భయపడుతారు. అంతలా ఈ ఇన్నింగ్స్ అతని బ్యాటింగ్‌పై ప్రభావం చూపింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాయుడు.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కేఎల్ రాహుల్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు. ఎందుకంటే నెంబర్ 6లో ఆడటం అతనికి అలవాటు కాదు. కానీ అపారమైన పరణితి కనబరుస్తూ ఒత్తిడిని అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. అతను తీసుకున్న రిస్క్.. ఆడిన షాట్స్ అమోఘం. ఒత్తిడి మొత్తాన్ని అతనే భరిస్తూ.. విరాట్ కోహ్లీకి స్వేచ్చగా ఆడే అవకాశం కల్పించాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో రాహుల్ చేసిన తప్పిదానికి తాజా ఇన్నింగ్స్‌తో విముక్తి లభించిందనుకుంటున్నా. ఆ తప్పిదాన్ని అతను మనసులోనే ఉంచుకొని.. చక్కగా సరిదిద్దుకున్నాడు. ఫైనల్లోనూ అతను ఇదే తరహా ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నా.జట్టులోని ప్రతీ ఒక్కరికి ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించే సామర్థ్యం ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం. అందరూ తీవ్ర ఒత్తిడిలో అద్భుతంగా రాణిస్తూ టీమిండియాకు విజయాలు అందిస్తున్నారు. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీతో కలిసి ఈ రోజు బాధ్యత తీసుకున్నారు. ప్రతీ ప్లేయర్ తాము ఓ మ్యాచ్ విన్నర్ అనే విషయాన్ని రుజువు చేసుకున్నారు. ఇలాంటి ఆటగాళ్లు జట్టులో ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు.



'ఏజెంట్' మూవీ స్ట్రీమింగ్

గూఢచారి థ్రిల్లర్ చిత్రాలను అభిమానించే ప్రేక్షకులు ఇప్పుడు హై యాక్షన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను సొంతం చేసుకోవటానికి సిద్ధంకండి. డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ అక్కినేని హీరోగా నటించిన 'ఏజెంట్' మూవీ సోనీ లివ్‌లో ఉత్కంఠను పెంచే ఈ స్పై థ్రిల్లర్ మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రికీ అనే టాలెంటెడ్ రా ఏజెంట్‌కు ఓ క్లిష్టమైన మిషన్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యతను అప్పగిస్తారు. ది డెవిల్ అనే పిలవబడే రా చీఫ్ కల్నల్ మహాదేవ్ ఈ పనిని రికీకి అప్పగిస్తాడు. ఈ క్రమంలో రికీ రహస్యంగా ఈ పనిని పూర్తి చేసే పనిలో ఉంటాడు. మరో వైపు ధర్మ అలియాస్ గాడ్ అనే మాజీ రా ఏజెంట్ భారతదేశాన్ని నాశనం చేయటానికి పథకం వేస్తాడు. మిషన్ అనుకోని మలుపులు తీసుకుంటుంది. దీంతో ఏం జరుగుతుందో చూడాలనుకుంటున్న ప్రేక్షకుల అంచనాలు ఆకాశాన్నంటుతాయి.

'ఏజెంట్' చిత్రంలో అఖిల్ అక్కినేనితో పాటు మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి, డినో మోరియా, సాక్షి వైద్య, డెంజిల్ స్మిత్, విక్రమ్‌జీత్ విర్క్ తదితరులు నటించారు. వీరు తమ నటనతో సినిమాను మరింత ఆసక్తికరంగా మలిచారు. ప్రముఖ రచయిత వక్కంతం వంశీ అందించిన కథకు దర్శకుడు సురేందర్ రెడ్డి సినిమాకు స్క్రీన్‌ప్లేను కూడా రచించారు. ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా బ్యానర్స్‌పై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర, పతి దీపా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 14న సోనీ లివ్లో ఏజెంట్‌ను ఎక్స్‌క్లూజివ్‌గా వీక్షించటానికి మీ క్యాలెండర్స్‌లో మార్చి 14ను మార్క్ చేసుకోం

ఈ నెల 7న విడుదల కానున్న మా పౌరుషం సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది

షెరాజ్ మెహ్ది దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా "పౌరుషం – ది మ్యాన్‌హుడ్". UVT హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో సుమన్ తల్వార్, మేకా రామ కృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, జ్యోతి రెడ్డి, శైలజ తివారీ, అనంత్, కనిక, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, జబర్దస్త్ హీనా, జబర్దస్త్ కట్టప్ప, బాల గంగాధర్, వైజాగ్ షరీఫ్, లక్ష్మి , రవి వర్మ వంటి వారు నటిస్తున్నారు. చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, సంగీతం షెరాజ్ మెహ్ది అందించారు. డివి ప్రభు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. 'పౌరుషం – ది మ్యాన్‌హుడ్' సినిమా మార్చ్ 7న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నేడు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్లో హీరో, దర్శకుడు, సంగీత దర్శకుడు షెరాజ్ మెహ్ది మాట్లాడుతూ.. 'ఇది నా మనసులోంచి వచ్చిన కథ. ఈ సినిమాలో సీన్స్, యాక్షన్స్, ఎమోషన్స్ నిద్రలో లేపి అడిగినా చెప్తాను. అంత బాగా తెలుసు. ఇంతకు ముందు 8 సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్ గా చేసాను. ఇది తొమ్మిదో సినిమా. నిర్మాతలు నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు. నిర్మాత అశోక్ సర్ కి థ్యాంక్యూ. నేను ఇవ్వాళ సినిమా తీయగలిగాను అంటే అశోక్ సర్ వల్లే. ఇది నేను నా కళ్ళతో చూసిన కథ. ఒకరి వల్ల మంచి వాళ్ళు ఎలా సఫర్ అవుతారు అనే మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. అలాగే కమర్షియల్ సినిమా కూడా. సినిమాలో రొమాంటిక్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్ని ఉన్నాయి. హీరోయిన్ కనికా చాలా డిసిప్లీన్ అమ్మాయి. చాలా బాగా నటించింది. నటి మధి చిన్న ఏజ్ లోనే స్టార్ స్టేటస్ తెచ్చుకుంది. రవి వర్మ, సుమన్ తల్వార్, జబర్దస్త్ నటీనటులు.. అందరు నటీనటులు ఈ సినిమా కోసం కష్టపడ్డారు. ఈ సినిమా ప్రతి అమ్మాయికి అంకితం. మార్చ్ 8 ఉమెన్స్ డే. ఒక రోజు ముందే ఇది రిలీజవుతుంది. ప్రపంచంలో ఆడవాళ్లు లేకుండా మగవాళ్ళు లేరు. వాళ్ళ సపోర్ట్ తో మనం ముందుకెళ్లాలి అని ఒక బ్యూటిఫుల్ కాన్సెప్ట్ పౌరుషం సినిమా. పౌరుషంగా ఉంటుంది. ఇది అందరూ థియేటర్ కి వెళ్లి చూడాలి' అని అన్నారు. నిర్మాత అశోక్ ఖుల్లార్ మాట్లాడుతూ.. 'సినిమా చాలా బాగా వచ్చింది. మంచి కంటెంట్ ఇస్తున్నాం. మార్చ్ 7న గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం. అందరూ థియేటర్స్ కి వచ్చి ఈ సినిమా చూడండి' అని అన్నారు. నటుడు గంగాధర్ మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో హీరోయిన్ అన్నయ్య పాత్రలో నటించాను. సుమన్ గారికి కొడుకుగా నటించాను. ఆమని గారు ఇందులో మంచి మెసేజ్ ఇచ్చారు. పిల్లలు ఎలా ఉండాలి చెప్పారు. ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమా అన్నారు. కానీ హీరో శివ తాండవం చేశారు. ఇందులో సైన్స్, దేవుడు వేరు కాదు రెండూ ఒకటే అనే పాయింట్ ఉంటుంది. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు' తెలిపారు. నటి కుష్బూ జైన్.. 'ఈ సినిమాలో నేను ఒక చిన్న పాత్ర చేశాను. ఇంత మంచి సినిమాలో ఒక మంచి పాత్ర చేసినందుకు సంతోషంగా ఉంది. ఇది ఒక ఫ్యామిలీ డ్రామా సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ చూడాలి. అందరూ థియేటర్ కి వెళ్లి చూడండి' అని అన్నారు. హీరోయిన్ కనిక మాట్లాడుతూ.. 'నన్ను ఈ సినిమాకు క్యాస్టింగ్ చేసిన అరుణ్ కుమార్ గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో నాకు ఛాన్స్ వచ్చిన్నందుకు సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఫ్యామిలీ డ్రామాతో పాటు యాక్షన్ కూడా ఉంది. మమ్మల్ని సపోర్ట్ చేయండి' అని అన్నారు. నటి మధి మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఒక బెస్ట్ ఎక్స్ పీరియన్స్. షూటింగ్ లో చాలా బాగా ఎంజాయ్ చేశాను. ఈ అవకాశం ఇచ్చిన షెరాజ్ జీకి ధన్యవాదాలు. టీమ్ అందరికి ఆల్ ది బెస్ట్' అని తెలిపింది.

"సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ ను స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేశారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ చూసి సందీప్ రెడ్డి వంగా హిలేరియస్ గా ఎంజాయ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం సందీప్ రెడ్డిని ఎంటర్ టైన్ చేసింది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ చూసిన సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ – టీజర్ ప్రామిసింగ్ గా ఉంది, "సంతాన ప్రాప్తిరస్తు" మంచి ఎంటర్ టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. అన్ని సీన్స్ నవ్వించాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్ వేర్ ఫీల్డ్ లో యూత్ లైఫ్ కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్ గా కనిపిస్తాడు. అందమైన అమ్మాయి కల్యాణి(చాందినీ చౌదరి)ని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. కల్యాణి తండ్రికి ఈ పెళ్లి ఏమాత్రం ఇష్టం ఉండదు. విక్రాంత్ స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటం ఈ కొత్త జంట పేరెంట్స్ కాలేకపోతారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు వైద్యుల సలహాలు, డైట్ ఫాలో అవుతూ వంద రోజుల్లో తన భార్యను ప్రెగ్నెంట్ చేయాలని ప్రయత్నాలు మొదలుపెడతాడు హీరో. ఈ ప్రయత్నంలో తను సక్సెస్ అయ్యాడా లేదా అనేది టీజర్ లో ఆసక్తి కలిగించింది. ఫన్, ఎమోషన్ తో పాటు నేటితరం యూత్ ఎదుర్కొంటున్న 'కన్సీవ్' సమస్యను అన్ని వర్గాల ప్రేక్షకులు చూసేలా కన్విన్సింగ్ గా ఈ మూవీలో చూపించినట్లు టీజర్ తో తెలుస్తోంది.

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7న రీరిలీజ్ చేస్తున్నాం

ప్రెస్ మీట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. దరికీ

'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి' అన్నారు నిర్మాత దిల్ రాజు. విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

నమస్కారం. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్ కి సంబధించి అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఓటీటీ లో వుంది. జనం చుసేశారు. అయినప్పటికీ మళ్ళీ థియేటర్స్ కి వస్తున్నారంటే.. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ ని మళ్ళీఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి. ఆంధ్రలో డే వన్ అరవై డెబ్బై శాతం అడ్వాన్స్ బుకింగ్స్ వున్నాయి. ఫ్రైడేకి అవి ఫుల్స్ అయిపోతాయి. సుదర్శన్ 35ఎంఎం సెకండ్ డే కూడా నాలుగు షోలు ఫుల్ అయ్యాయి. రీరిలీజ్ హ్యాపీనెస్ ఈ సినిమా ద్వారా కనిపిస్తోంది. నేనూ వెళ్లి మార్చి 7న సుదర్శన్ 35ఎంఎం లో మార్నింగ్ ఎనిమిది గంట షో చూస్తాను. మళ్ళీ 12 ఏళ్ల తర్వాత ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని అనిపిస్తోంది. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇద్దరు బ్రదర్స్ వస్తున్నారు కాబట్టి అందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి.. థాంక్ యూ'అన్నారుఈ సందర్భంగా విలేకరుల అడిగిన ప్రశ్నలకు నిర్మాత దిల్ రాజు సమాధానాలు ఇచ్చారు.

దిల్ రాజు గారు.. 12 ఏళ్ల క్రితం ఈ కాంబినేషన్ సెట్ చేయడానికి ఎంత కష్టపడ్డారు ?

–రామారావు గారి దగ్గర నుంచి చిరంజీవి గారి వరకూ అందరు హీరోలు మల్టీ స్టార్ సినిమాలు చేస్తూ వచ్చారు. తర్వాత ఎందుకుకో మారుతూ వచ్చింది. ఒకరోజు డైరెక్టర్ శ్రీకాంత్ ఈ ఐడియా చెప్పారు. మొదట వెంకటేష్ గారిని తర్వాత మహేష్ గారిని అప్రోచ్ అయ్యాం. ఇద్దరూ కథ విని ఓకే అన్నారు. మేము అనుకున్న కథని స్క్రీన్ పై తీసుకురావడానికి చాలా కష్టపడ్డాం. దాదాపు వన్ ఇయర్ షూట్ చేశాం.

–మహేష్ గారు వెంకటేష్ గారు ఈ సినిమా కోసం చాలా టైం స్పెండ్ చేశారు. చాలా హోమ్ వర్క్ చేసుకున్నారు. అందుకే సినిమా నేచురల్ గా కనిపిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంత అద్భుతంగా వచ్చింది కాబట్టే ఈ రోజు రీరిలీజ్ కి కూడా ఇంత వాల్యూ.

సీక్వెల్ ప్లాన్ చేసే ఆలోచన లేదా?

–ఈ సినిమా సీక్వెల్ ఎలా చేయొచ్చు ? అనే మంచి ఐడియా ఎవరు చెప్పినా నేను రెడీ. రీరిలీజ్ రోజు మళ్ళీ చూడండి. మంచి ఐడియాతో రండి(నవ్వుతూ).

రీరిలీజ్ బజ్ ఎలా వుంది ?

–అప్పుడే పది థియేటర్స్ ఫుల్ అయ్యాయి. ఫ్యాన్స్ తో పాటు ప్యామిలీ ఆడియన్స్ టికెట్స్ అడుగుతున్నారు. ఓవర్సీస్ లో కూడా యాభై శాతం బుకింగ్స్ అయ్యాయి. రన్నింగ్ లో ఫుల్ అవుతాయి. బిగ్ స్క్రీన్ లో చూస్తే ఆ మ్యాజిక్ వేరుగా వుంటుంది. మంచి సినిమాని మళ్ళీ బిగ్ స్క్రీన్ పై చూడాలనే ఇంట్రస్ట్ అందరికీ వుంది.–ఆడియన్స్ థియేటర్స్ కి రావడం లేదని భయపడాల్సిన అవసరం లేదు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఓటీటీలోకి వచ్చిన తర్వాత అక్కడా రికార్డ్ స్థాయిలో వాచ్ టైం వస్తోంది. ఆడియన్స్ చాలా క్లారిటీ గా వున్నారు. మంచి సినిమానే చూస్తున్నారు.

సరికొత్త సైకో థ్రిల్లర్ గా "ఆర్టిస్ట్" సినిమా ఆకట్టుకుంటుంది

– ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు రతన్ రిషి

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "ఆర్టిస్ట్". ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. "ఆర్టిస్ట్" మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ - సురేష్ బొబ్బిలి గారి మ్యూజిక్ డైరెక్షన్ లో "ఆర్టిస్ట్" సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఇప్పటికే రెండు సాంగ్స్ చూస్తూ, చూస్తూ, ఓ ప్రేమా రిలీజ్ అయ్యాయి. ఈ రెండూ నా ఫేవరేట్ సాంగ్స్. డైరెక్టర్ రతన్ రిషి మూవీని బాగా రూపొందించాడు. సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. జేమ్స్ వాట్ కొమ్ము ప్యాషనేట్ గా ఈ మూవీ రూపొందించారు. అన్నారు.నటి స్నేహ మాధురిశర్మ మాట్లాడుతూ - "ఆర్టిస్ట్" మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఈ సినిమాలో ఒక కీ రోల్ లో నటించాను. నా ఫిల్మోగ్రఫీలో ఈ సినిమా గుర్తుండిపోతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషి గారికి థ్యాంక్స్. అన్నారు.

నటుడు వెంకీ మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" సినిమాలో హీరో ఫ్రెండ్ రోల్ లో నటించాను. సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. హీరో హీరోయిన్స్ సంతోష్, క్రిషేక తమ పర్ ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటారు. ఈ మూవీలో తాగుబోతు రమేష్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. అన్నారు.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేష్ బసంత్ మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" ట్రైలర్ లాంఛ్ చేసుకున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. ట్రైలర్ చాలా బాగుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ లా మూవీ ఉండబోతోంది. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ పట్టుదల గల వ్యక్తి. మంచి మూవీ చేశాడు. సాంగ్స్ హిట్ అయ్యాయి. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలని కోరుకుంటున్నా. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ – నేను ఈ బ్యానర్ లో చేస్తున్న రెండో మూవీ "ఆర్టిస్ట్". అలాగే డైరెక్టర్ రతన్ రిషితో కూడా నాకు రెండో మూవీ ఇది. రతన్ రిషి చాలా కష్టపడి ఈ మూవీ చేశాడు. అన్నీ తానై ప్రాజెక్ట్ చూసుకున్నాడు. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ గారికి ఇతర బిజినెస్ లు ఉన్నా, మూవీ మీద ప్యాషన్ తో ఇండస్ట్రీకి వచ్చారు. లీడ్ పెయిర్ సంతోష్, కిషేక బాగా నటించారు. సినిమాకు టీమ్ అంతా కష్టపడ్డాం. ఈ నెల 21న రిలీజ్ కు వస్తున్న మా మూవీ తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం. అన్నారు. నటుడు తాగుబోతు రమేష్ మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషి గారికి థ్యాంక్స్. అలాగే హీరో సంతోష్ బయట మామూలుగా కనిపిస్తాడు గానీ కెమెరా ముందుకు వచ్చాక ఆయన పర్ ఫార్మెన్స్ చూసి సర్ ప్రైజ్ అయ్యాను. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ గారు మూవీ మీద ప్యాషన్ తో ఈ సినిమా చేశారు. టైటిల్ కూడా ఆర్టిస్ట్ అని పెట్టారు. సురేష్ బొబ్బిలి బీజీఎం వన్ ఆఫ్ ది హైలైట్ అవుతుంది. సినిమా మేము చూశాం సూపర్బ్ గా వచ్చింది. మంచి డేట్ కు ఈ నెల 21న రిలీజ్ కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ క్రిషేక పటేల్ మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ గారికి, డైరెక్టర్ రిషి గారికి థ్యాంక్స్. జాను క్యారెక్టర్ లో మీ అందరినీ ఆకట్టుకుంటా. హీరో సంతోష్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. చాలా సపోర్టివ్ కో యాక్టర్ తను. మూవీ కోసం మా టీమ్ అంతా చాలా కష్టపడ్డాం. మీ అందరికీ నచ్చేలా సినిమా చేశాం. తప్పకుండా థియేటర్స్ కు వెళ్లి "ఆర్టిస్ట్" సినిమా చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ – ఒక ఫిల్మ్ చేసి రిలీజ్ కు తీసుకురావడం సులువైన విషయం కాదు. ఎంతోమంది కృషి దీని వెనక ఉంటుంది. మా "ఆర్టిస్ట్" టీమ్ అంతా నాకు చాలా సపోర్ట్ చేశారు. నేను యూఎస్ నుంచి ఈ మూవీ కోసం ఎన్నోసార్లు ట్రావెల్ చేసి ఇక్కడికి వచ్చాను. కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలనేది నా కోరిక. అందుకే మా సంస్థలో న్యూ కమర్స్ తో మూవీస్ చేస్తున్నాం. ఇది మా సంస్థలో రెండో మూవీ. ఫ్యూచర్ లోనూ మూవీస్ చేస్తాం. డైరెక్టర్ రతన్ రిషి "ఆర్టిస్ట్" మూవీతో మంచి పేరు తెచ్చుకుంటాడు. అలాగే హీరో సంతోష్, హీరోయిన్ క్రిషేకకు కూడా పేరొస్తుంది. మా మూవీ సాంగ్స్ టీ సిరీస్ ద్వారా రిలీజై ఆదరణ పొందుతున్నాయి. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 21న మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. వాళ్లకు సినిమా నచ్చి రిలీజ్ చేస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. సొసైటీకి కావాల్సిన మంచి కంటెంట్ తో సినిమా చేశాం. ఈ నెల 21న థియేటర్స్ లో "ఆర్టిస్ట్" సినిమా చూసి సపోర్ట్ చేయండి. అన్నారు.

హీరో సంతోష్ కల్వచెర్ల మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" మూవీ ట్రైలర్ లాంఛ్ కు వచ్చిన మీ అందరికీ థ్యాంక్స్. ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ మూవీని రూపొందించారు మా డైరెక్టర్. సొసైటీలో ఉన్న ఒక ప్రాబ్లమ్ ను చూపించాడు. ఆ సమస్య పాతదే అయినా కథ, కథనాలు కొత్తగా ఉంటాయి. సినిమా చూశాను. ఆ కాన్ఫిడెన్స్ తో చెబుతున్నా. "ఆర్టిస్ట్" సినిమా చూశాక ఎవరూ రొటీన్ గా ఉందని అనరు. స్క్రీన్ ప్లే కొత్తగా ఉందని అంటారు. మా డైరెక్టర్ సజెస్ట్ చేసినట్లు నటించాను. ఆయన ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డాడు. అలాగే మా ప్రొడ్యూసర్ గారికి కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయాలనేది ప్యాషన్. ఆయన ఈ బ్యానర్ లో మరిన్ని మూవీస్ చేయాలని కోరుకుంటున్నా. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, వినయ్ వర్మ లాంటి వాళ్లతో కలిసి వర్క్ చేయడం సంతోషంగా ఉంది. మా టీమ్ అంతా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ నెల 21న థియేటర్స్ లో "ఆర్టిస్ట్" చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ రతన్ రిషి మాట్లాడుతూ – "ఆర్టిస్ట్" మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ. ఇందులో సస్పెన్స్, భయం, కామెడీ, రొమాన్స్ వంటి అన్ని అంశాలుంటాయి. ఒక ఎమోషన్ మీద కథ వెళ్తుంటుంది. సినిమా చివరి 20 నిమిషాలు హై ఉంటుంది. చివరకు ఒక మంచి ఫీల్ తో ప్రేక్షకులు థియేటర్స్ నుంచి బయటకు వెళ్తారు. కథలోని ఎమోషన్ కు తగినట్లే సురేష్ బొబ్బిలి ఒక కొత్త బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు. ట్రైలర్ లో వయలెన్స్ ఎక్కువగా ఉందని మీకు అనిపించవచ్చు. మూవీలో ఇంత వయలెన్స్ లేదని మా టీమ్ అన్నారు. సైకో థ్రిల్లర్స్ అంటే హత్య జరిగిన తర్వాత కిల్లర్ ఎవరనేది వెతుక్కుంటూ కథ సాగుతుంది. కానీ మా మూవీలో విలన్ ఎవరో చెప్పే మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేశాం. కథ మీద అంత నమ్మకంతో సినిమా చేశా. నాకు ప్యాషనేట్ టీమ్ దొరికారు. హీరో హీరోయిన్స్ ప్రొడ్యూసర్ దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ మూవీ కోసం కష్టపడ్డారు. మీరంతా ఈ నెల 21న థియేటర్స్ లో మా "ఆర్టిస్ట్" మూవీ చూస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756